
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
24.03.2024
సంపుటి:2 సంచిక:163

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక




## రియల్ పెట్టుబడుల కేంద్రంగా షాద్ నగర్

- పారిశ్రామిక కార్యకలాపాలతో శరవేగంతో అభివృద్ధి
- సీఎం రేవంత్ సారథ్యంలో హైదరాబాద్ రియాలిటీకి ఆదరణ
- ప్రభుత్వం దూరదృష్టితో నగరం నలువైపులా రియల్ ఎస్టేట్ మార్కెట్
- ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్

..మిగతా 3 లో

# కారుణ్య నియామకాలకు ఓకే..

## విద్యుత్‌శాఖ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

- గత ఉత్తర్వులు విత్‌డ్రా చేసిన కాంగ్రెస్ సర్కార్
- నియామకాలు చేపట్టాలని ఎండీ ఉత్తర్వులు
- దీంతో పలు కుటుంబాలకు భారీ ఊరట

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

గత ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల కోసం వచ్చిన అర్జీలను తిరస్కరించడంతో ఇప్పుడు వాటిని మళ్లీ పరిగణనలోకి తీసుకోవాలని, ఇందుకు అనుగుణంగా యూనిఫాం పాలసీని రూపొందించాలంటూ విద్యుత్ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేట్ ఆఫీసులకు సీఎండీ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుత్ శాఖలో నియామకాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శాఖలో కారుణ్య నియామకాలను రద్దు చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏప్రిల్ 29, 2020న ఉత్తర్వులు వెలువరించింది. తాజాగా ఆ ఉత్తర్వులను కాంగ్రెస్ సర్కార్ విత్‌డ్రా చేసుకుంది. దీంతో ఈ శాఖలో కారుణ్య నియామకాలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన యూనిఫాం పాలసీపై ఫోకస్ పెట్టాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలకు సీఎండీ ఆదేశాలు జారీ చేశారు. గతంలో కారుణ్య నియామకం కోసం అర్జీ పెట్టుకున్నవారికి..

..మిగతా 2 లో

### 'నేను చేరలేని దూరం కాదు.. దొరకలేని దుర్గం కాదు'!

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా కామెంట్

..మిగతా 2 లో




### కారుణ్యం నియామకం అంటే?

పురపాలికలు, పంచాయతీ రాజ్, స్థానిక సంస్థల్లో లేదా ఏదేని గవర్నమెంట్ శాఖల్లో పనిచేస్తూ చనిపోయిన, లేదా ఏదైనా కారణంతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగి భాగస్వామి లేదా పిల్లల్లో ఒకరికి జాబ్ కల్పించడమే కారుణ్య నియామకం. ఉద్యోగి మృతితో మానసిక కుంగుబాటుతో పాటు జీతం రాక వారి ఫ్యామిలీలు ఆర్థిక ఇక్కట్లు పడుతున్నాయి. అందుకే వారి కోసం మానవతా దృక్పథంలో ఆలోచించి కారణ్య నియామకాలు చేపడుతూ ఉంటారు.



# కవితకు మరో మూడ్రోజుల కస్టడీ

- ఇప్పటికే ఏడురోజుల విచారణ
- కస్టడీ గడువు ముగియడంతో ఎక్స్‌టెన్షన్
- విచారణకు ఆమె సహకరించడం లేదన్న ఈడీ
- అర్వింద్ కేజ్రీవాల్ కవితను వన్ టు వన్ విచారించే చాన్స్

..మిగతా 2 లో




## లోకల్‌గా ఇసుక కొరత ఉండొద్దు..

- కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు
- అవసరం ఉన్నవారికి పర్మిషన్
- ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ద్వారా రవాణకు అనుమతి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోకల్ గా ఇసుక కొరత ఉండొద్దని, గ్రామాల్లో నిర్మాణాలు ఆగిపోవద్దని.. స్థానిక అవసరాలకు ఫ్రీ పర్మిషన్ ఇస్తూ.. కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కీలక

..మిగతా 2 లో



## మరో మూడు స్థానాలకు అభ్యర్థులు ఖారారు

### ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ

| నల్లగొండ నుంచి | భువనగిరి నుంచి | సికింద్రాబాద్ నుంచి |
|---|---|---|
| కంచర్ల కృష్ణారెడ్డి | క్యామ మల్లేశ్ | పద్మారావు గౌడ్ |

..మిగతా 2 లో

# తులం బంగారం ఏమైంది..?

- ప్రతి మహిళకు కాంగ్రెస్ 7500 బాకీ
- మహాలక్ష్మి పథకం మహా మోసం
- ఏ మొహం పెట్టుకుని మహిళా సదస్సు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు



**విశాలభారతి, హైదరాబాద్:**

రాష్ట్రంలోని ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 7500 రూపాయలు బాకీ పడిందని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇచ్చి మహాలక్ష్ములను చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఇవాళ మహాలక్ష్మి పథకం మహా మోసంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు.. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో చేసిన మోసాలను నిలదీశారు. 'ఇవాల్టికి కాంగ్రెస్ పాలన వచ్చి 100 రోజులు

..మిగతా 2 లో

## లిక్కర్ స్కామ్ కేసులో కేజ్రీవాల్కు షాక్

- అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ ఢిల్లీ సీఎం పిటిషన్
- పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలంటూ కోరిన కేజ్రీవాల్
- నిరాకరించిన కోర్టు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



మద్యం పాలసీ ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ఆయన సవాల్ చేశారు. పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. అరెస్టు చట్ట విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. విచారణకు కోసం బుధవారం వరకు ఆగాలని సూచించింది. మద్యం కేసులో

..మిగతా 2 లో



## జైలుకెళ్లినా ముఖ్యమంత్రిగా కొనసాగడమేంటి?

- ఇంతకన్నా నీచ రాజకీయం ఉంటుందా?
- ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ పై
- కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ఫైర్

..మిగతా 2 లో



హైదరాబాద్ లో శనివారం ప్రియతమ తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు ' కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి"ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన 'చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి'



## ఫండ్స్ ఉంటేనే పార్టీల మనుగడ..

- మంచి ఉద్దేశ్యంతో నే ఎలక్టోరల్ బాండ్స్
- లోటు పాట్లు ఉంటే చట్ట సవరణకు సిద్ధం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కామెంట్

**విశాల భారతి, నేషనల్ బ్యూరో:**

ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌ను ఒక "మంచి ఉద్దేశం" తోనే 2017లో కేంద్రం ప్రవేశ ప్రవేశపెట్టినట్టు బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నిధులు లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదని చెప్పారు. ఈ స్కీమ్ చట్టవిరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. లోక్‌సభ ఎన్నికల

..మిగతా 2 లో

## కేసీఆర్ అన్న కొడుకు కన్నారావు అరెస్ట్

- ఆదిభట్లలో రెండెకరాలు కబ్జా చేయడంతో కేసు
- కన్నారావుతోపాటు మరో 38మందిపై గతంలో ఎఫ్ఐఆర్
- భూ వివాదంలో తలదూర్చి పలువురిపై దాడి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**


బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్న కుమారుడైన కల్వకుంట్ల కన్నారావును పోలీసులు అరెస్టు చేశారు. ఓఎస్సార్ ప్రాజెక్టు నిర్మాణాలు చేస్తుండగా కన్నారావు రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో 2ఎకరాల భూమిని కబ్జాకు పాల్పడినట్లుగా విచారణలో తేలింది. కన్నారావుతో పాటు 38 మందిపై కేసులు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల గ్రామంలో రెండు ఎకరాల భూమిని కబ్జా చేశారన్న ఫిర్యాదుతో పోలీసులు అరెస్ట్ చేశారు. కన్నారావు తమ అనుచరులతో కలసి జేసీబీని తీసుకు వచ్చి భూమిని కబ్జా చేశారన్న ఫిర్యాదుకు స్పందించిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. భూ వివాదంలో తలదూర్చి పలువురిపై దాడి చేసిన ఘటనలో కె.కన్నారావు, మరో 35 మందిపై కేసు ఆదిభట్ల పీఎస్ లో కేసు నమోదైంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడలోని సర్వే నెంబర్ 32లో జక్కిడి సురేందర్‌రెడ్డికి 2.15 ఎకరాల భూమి ఉంది. 2013లో చామ సురేష్ దగ్గర కొంత డబ్బు (లక్షల్లో) తీసుకొని జీపీఏ చేశాడు. డబ్బులు తిరిగి ఇచ్చినప్పుడు తన భూమి తనకు ఇవ్వాలని ఒప్పంద పత్రం రాసుకున్నారు. సురేందర్‌రెడ్డి 2020 వరకు డబ్బులు చెల్లించలేదు. చామ సురేష్.. ఆ భూమిని సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఓఎస్ఆర్ అనే సంస్థకు విక్రయించాడు. 2020 నుంచి

..మిగతా 2 లో

## రేవంత్ గేట్లు తెరిస్తే బర్లు పోయినయ్.. బీఆర్ఎస్ గేట్లు తెరిస్తే సింహాలు వచ్చినయ్

- కేసీఆర్ చేసిన ఉద్యమం చారిత్రాత్మకం
- చితికిపోయిన తెలంగాణకు విముక్తి
- నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**విశాలభారతి, హైదరాబాద్:**



మేం గేట్లు తెరిస్తే మీ పార్టీ ఖాళీ అవుతుందంటూ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెటైర్ వేశారు. మీరు గేట్లు తెరిస్తే అక్కడికి గొర్రెలు వచ్చినయని.. అదే బీఆర్ఎస్ పార్టీ గేట్లు తెరిస్తే ఇక్కడికి సింహాలు వచ్చాయని అన్నారు. నిజమైన తెలంగాణ ఉంటే ఇక్కడ ఉంటే.. తెలంగాణను మోసం చేసిన వాళ్లు అక్కడ ఉన్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమాన్ని తాకట్టు పెట్టి అక్రమంగా ఆస్తులు సంపాదించుకున్న వాళ్లందరూ అక్కడికి గేట్లు తోసుకుని పోతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కేకే, బాల్క సుమన్, రావుల చంద్రశేఖర్ తదితరుల సమక్షంలో బీఎస్పీ నేతలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం

..మిగతా 2 లో

# కవితకు మరో మూడ్రోజుల కస్టడీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడు రోజులు పొడిగించారు. ఇప్పటికే ఏడు రోజుల పాటు ఈడీ అధికారులు ప్రశ్నించారు. కస్టడీ గడువు ముగియడంతో రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం అంగీకరించింది. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహేంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ. కోట్లలో లంచాలు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ..కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరపు లాయర్ అన్నారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడిగినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరపు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అర్వింద్ కేజ్రీవాల్ కవితను వన్ టు వన్ విచారించే చాన్స్ ఉందని తెలుస్తోంది. అంతకుముందు కోర్టు లోపలికి వెళ్తూ ఆమె.. ఈడీ విచారణపై అసహనం వ్యక్తంచేశారు. ఏడాది నుంచి అడిగిన వివరాలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని అన్నారు. తనపై పెట్టింది రాజకీయ కేసని, తప్పుడు కేసని, ఉద్దేశపూర్వకంగా పెట్టిన కేసని వ్యాఖ్యానించారు. తన అరెస్టు పూర్తిగా చట్ట విరుద్ధమని, కోర్టులో న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో అరెస్టులు పూర్తిగా రాజకీయ దురుద్దేశమనని.. ఈసీ జోక్యం చేసుకోవాల్సి ఉందన్నారు. కేసులో మరికొన్ని అంశాలపై విచారణ జరపాల్సి ఉందని ఈడీ తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. నలుగురి స్టేట్‌మెంట్లతోపాటు కిక్ బ్యాగ్స్ గురించి కవితను అడిగామని చెప్పారు. లిక్కర్ కేసులో కోట్ల రూపాయలు చేతులు మారయన్నారు. డాక్టర్ల సూచన ప్రకారం కవితకు మందులు, డైట్ ఇస్తున్నామని తెలిపారు. మరో వైపు కవిత భర్త అనిల్ బంధువుల ఇళ్లలో ఈడీ అధికారుల విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. అనిల్ సోదరితో పాటు పలువురు బంధువుల ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన సొమ్మును అనిల్ డైరెక్టర్‌గా ఉన్న కంపెనీ ద్వారా ఆస్తులు కొన్నట్లుగా గతంలో ఈడీ ఆరోపించింది. ఆ దిశగానే ఇప్పుడు సోదాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఈడీ విచారణకు అనిల్ హాజరు కావాల్సి ఉన్నా పది రోజుల తర్వాత వస్తానని లేఖ రాశారు.

# తులం బంగారం ఏమైంది..?

**మొదటిపేజీ తరువాయి**



పూర్తయ్యింది.. అంటే మూడు నెలలు నిండి నాలుగు నెలలు నడుస్తున్నాయి. అంటే మూడు నెలలకు లెక్కేసుకున్నా.. ఈ రాష్ట్రంలో ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7500 బకాయి పడింది' అని హరీశ్‌రావు అన్నారు. బకాయి పడ్డ 7500 రూపాయలను మా అక్కాచెల్లెళ్లకు చెల్లించిన తర్వాతనే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని మండిపడ్డారు. ఏ మొహం పెట్టుకుని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారని.. కనీసం వారికి ఇచ్చినా కూడా దాదాపు ఈ మూడు నెలల్లో 7500 కోట్లు మహిళలకు చేరేవని అన్నారు. అంటే ఈ రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లకు రూ.7500 కోట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు.
మహిళలను మోసం చేసింది కాకుండా ఏ మొహం పెట్టుకుని మహిళా సదస్సు పెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. మిమ్మల్ని బిందెలు పట్టుకుని మళ్లీ రోడ్ల మీదకు తెచ్చినం.. మీకు 2500 ఇవ్వకుండా మోసం చేసినం.. అని మహిళా సదస్సు పెట్టారా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. మహిళలకు రూ.2500 ఇస్తామని మ్యానిఫెస్టోలో మొదటి హామీగానే పేర్కొన్నారని..దీనిపై బాండ్ పేపర్ కూడా రాసిచ్చారని గుర్తు చేశారు. బాండ్ పేపర్ మీద రాసివ్వడం అంటే ఒక నమ్మకం కల్పించడమని తెలిపారు. కానీ బాండ్ పేపర్ మీద రాసిచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేస్తే ఇది చీటింగ్ కాదా? అని అన్నారు. మీపై ఎందుకు చీటింగ్ కేసు నమోదు చేయవద్దని ప్రశ్నించారు. ప్రతి మహిళకు ఈనాడు కాంగ్రెస్ పార్టీ 7500 బాకీ పడిందని పునరుద్ఘాటించారు. కల్యాణలక్ష్మీతో తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ వంద రోజుల్లో పెళ్లిళ్లే కాలేదా? అని ప్రశ్నించారు. అక్కాచెల్లెళ్లకు సెంటిమెంట్‌గా చెప్పారు కదా.. తులం బంగారం ఏమైందని నిలదీశారు. ఈ వంద రోజుల్లో లక్షల పెళ్లిళ్లు అయ్యాయని..ఆ లక్షల మందికి తులం బంగారం కచ్చితంగా చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి మహిళలకు తులం బంగారం ఇవ్వాల్సిందేనని అన్నారు. ఇవ్వకపోతే ఈ రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఆడబిడ్డలను మోసం చేసినట్టే అని పేర్కొన్నారు.

# 2 లక్షల ఉద్యోగాలిచ్చాం

- దేశంలో మరెక్కడా లేదు
- మేము వేసిన ఉద్యోగాల ఫలితాల విడుదల చేసినట్లుగా కాంగ్రెస్ ప్రచారం
- కరీంనగర్ ఎంపి సీటు బిఆర్ఎస్ దే
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**విశాలభారతి,హైదరాబాద్ :**



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ 2 లక్షల 2 వేల ఉద్యోగాలు ఇచ్చారని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఇన్ని ఉద్యోగాలు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని అన్నారు. ఒక వేళ ఇచ్చినట్లు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసి నోటిఫికేషన్లకు సంబంధించిన 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి.. తామే వాటిని భర్తీ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. ఎవరికో పిల్లలు పుడితే నాకు పుట్టిర్రు అని ముద్దాడినట్టు కాంగ్రెసోళ్ల కథ ఉందని ఎద్దేవా చేశారు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు..? పరీక్షలు ఎప్పుడు నిర్వహించారు..? ఫలితాలు ఎప్పుడు ఇచ్చారు..? అని ప్రశ్నించారు. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని.. ఇది వాస్తవమని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ గెలవబోతోంది. లక్ష మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలవబోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన స్పందన వస్తోంది. రైతులు కేసీఆర్‌కు ఓటేస్తామంటున్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క ఎకరం ఎండిందా..? రైతుబంధు రాకుండా ఉందా..? కరెంట్ రాకుండా ఉందా..? కేసీఆర్ దిగిపోగానే నీళ్లు, రైతుబంధు, కరెంట్ బంద్ అవుతాయా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ కోసం రైతులు ఏకమవుతున్నారు. బోయిన్‌పల్లి వినోద్ కుమార్‌కు రైతులు, యువత ఓటు వేయబోతున్నారు. ఏ రాష్ట్రంలోనైనా చూపిస్తే.. యువత, రైతులు కేసీఆర్ వైపు చూస్తున్నారు. పెన్షన్ దారులు కూడా కేసీఆర్‌కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు.

# జైలుకెళ్లినా ముఖ్యమంత్రిగా కొనసాగడమేంటి?

- ఇంతకన్నా నీచ రాజకీయం ఉంటుందా?
- ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ పై
- కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ఫైర్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



ఢిల్లీ మద్యం కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు. అరెస్టు అయినప్పటికీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా కొనసాగడం నీచమైన రాజకీయం అని ఫైర్ అయ్యారు. అరవింద్ కేజ్రీవాల్‌కు సపోర్ట్ గా నిలిచినందుకు కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర మంత్రి మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేస్తే ఆయన స్థానంలో పార్టీ నాయకులు పోటీ పడుతున్నారని తెలిపారు. ఈ రేసులో కేజ్రీవాల్ భార్య కూడా ఉన్నారని చెప్పారు. మద్యం స్కామ్ కేసులో వేగవంతమైన చర్యలు తీసుకుని నిందితులను అరెస్టు చేసినందుకు ఈడీని కాంగ్రెస్ అభినందించాలని అన్నారు. కానీ అందుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆప్ కు మద్దతుగా నిలుస్తోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 55 ఏళ్ల కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రెండు గంటల పాటు ప్రశ్నించిన తర్వాత గురువారం అరెస్టు చేశారు. ఈడీ తనను బలవంతంగా అరెస్టు చేసిందని ఆరోపించారు. ఈ క్రమంలో దిల్లీ కోర్టు కేజ్రీవాల్ ను మార్చి 28 వరకు ఈడీ కస్టడీకి అనుమతించింది. తన అరెస్టు, ట్రయల్ కోర్టు జారీ చేసిన రిమాండ్ ఆర్డర్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అరెస్టు, రిమాండ్ ఆర్డర్ రెండూ చట్టవిరుద్ధం అని పిటిషన్ వేశారు. మార్చి 24 ఆదివారం నాటికి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నుంచి తక్షణ విచారణను కోరారు కేజ్రీవాల్.

# కారుణ్య నియామకాలకు ఓకే..

**మొదటిపేజీ తరువాయి**

మరో విడుత అప్లికేషన్ ఫార్మాట్‌ను రెడీ చేయాలని సూచించారు. మరోసారి దరఖాస్తు పెట్టుకునేందుకు వారికి చాన్స్ ఇవ్వనున్నారు. చనిపోయిన విద్యుత్ ఉద్యోగల జీవిత భాగస్వాములు/పిల్లలకి మాత్రమే కాకుండా విధి నిర్వహణకు శారీరకంగా స్థోమత లేని ఎంప్లాయీస్ విషయంలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాలని సీఎండీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఆయా కుటుంబాలకు భారీ ఊరట దక్కనుంది.

**'నేను చేరలేని దూరం కాదు.. దొరకలేని దుర్గం కాదు'!**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

సామాన్య ప్రజలకు తాను నిత్యం అందుబాటులో ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం మాదిరి కాకుండా తాను నిత్యం ప్రజల సమస్యలు వింటానని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ మేరకు శనివారం ఆసక్తికర ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను ఆయన నేరుగా కలుసుకున్నారు. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి భారీగా వచ్చిన వారి సమస్యలను నేరుగా వినడంతో పాటుగా.. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొన్ని సమస్యలను కోడ్ అనంతరం పరిష్కరిస్తానని భరోసా ఇచ్చినట్లు సమాచారం. అటు, జీవో 317 ఇబ్బందులను పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే పరిష్కరిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు, 317 జీవో బాధిత ఉద్యోగులు ఆయన్ను కలవగా.. వారికి ఈ మేరకు హామీ ఇచ్చారు.

**ఏం ట్వీట్ చేశారంటే..?**

ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. 'నేను.. చేరలేని దూరం కాదు.. దొరకనంత దుర్గం కాదు.. సామాన్య మనిషిని నేను.. సకల జన హితుడను నేను.' అంటూ సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చారు.

# లోకల్‌గా ఇసుక కొరత ఉండొద్దు..

**మొదటిపేజీ తరువాయి**

నిర్ణయం తీసుకుంది. స్థానిక అవసరాలకు సరిపడే ఇసుక రవాణాకు అనుమతించాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ ముఖ్య కార్యదర్శి మహేశ్‌దత్ ఎక్కా ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ ఇళ్ల నిర్మాణాలు, స్థానిక అవసరాలకు ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలంటే వరుసగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా స్థానిక అవసరాలకు సమీపంలోని వాగుల నుంచి ఇసుకకు ఉచితంగా అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. అవసరమున్న వారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతిస్తారు. రూల్స్ క్రాస్‌చేస్తే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.
వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ ఇళ్ల నిర్మాణాలు, స్థానిక అవసరాలకు ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో నిర్మాణాలకు ఆటంకం లేకుండా స్థానిక అవసరాలకు సమీప వాగుల నుంచి ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. అవసరం ఉన్న వారు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ద్వారా ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అధికారులు అనుమతిస్తారు. రూల్స్‌క్రాస్‌చేస్తే.. సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మహేశ్ దత్ ఎక్కా తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.







# మరో మూడు స్థానాలకు అభ్యర్థులు ఖరారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భారత రాష్ట్ర సమితి మరో మూడు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరును ప్రకటించింది. ఇక భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా నుంచి క్యామ మల్లేశ్, సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్ పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైనల్ చేశారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ పేరును కేసీఆర్ ప్రకటించారు. శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దింపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా హైదరాబాద్ పార్లమెంట్‌కు అభ్యర్థిని ప్రకటించాలి ఉంది. నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య బరిలో ఉన్నారు.

# రేవంత్ గేట్లు తెరిస్తే బర్లు పోయినయ్.. బీఆర్ఎస్ గేట్లు తెరిస్తే సింహాలు వచ్చినయ్

**మొదటిపేజీ తరువాయి**



కేసీఆర్ చేసిన ఉద్యమం చారిత్రాత్మికమని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ పాలన స్వర్ణయుగమని వ్యాఖ్యానించారు. చితికిపోయిన తెలంగాణకు కేసీఆర్ విముక్తి కల్పించారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలైన ఈడీ, సీబీఐ అన్నింటినీ మోదీ గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని అన్నారు. రాజ్యాంగం రద్దయితే మనకు రిజర్వేషన్లు ఉండవని.. దళిత బిడ్డల బతుకు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు కన్నీళ్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా తన పోరాటం ఆపనని స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అనే ఆయుధంతో బీజేపీ, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు.



# 600 మంది పేషంట్ల అటెండర్లకు అన్నదానం

- టీఎన్జీవో నేత డాక్టర్ఎస్ఎం హుస్సేనీ

**విశాల భారతి, సిటీ బ్యూరో:**

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని ఆధ్వర్యంలో శనివారం మెహదీ నవాంగ్‌జంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. తన తల్లిదండ్రుల పేరు మీద చేస్తున్న కార్యక్రమాలు చాలా తక్కువ, భగవంతుడు తనకు ఇచ్చిన దానిలో నిరుపేదలకు సాయం చేయడం తన తల్లిదండ్రుల కోరిక అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు కేఆర్‌రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్, బుల్లి గిద్ద శంకర్, మహ్మద్‌అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ చవుస్, మహమ్మద్‌అబ్దుల్ ముస్తఫా(గిడ్డు) పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ కేసులో కేజ్రీవాల్కు షాక్

**మొదటిపేజీ తరువాయి**

అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు మార్చి 28 వరకు ఆరు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. మద్యం పాలసీ స్కామ్‌లో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని ఈడీ కోర్టులో ఆరోపించింది. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రత్యక్షంగా పాలు పంచుకున్నారని.. కేజ్రీవాల్ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని.. ఈ డబ్బును గోవా ఎన్నికల్లో ఉపయోగించారని ఈడీ కోర్టుకు తెలిపింది. హోలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 26 వరకు కోర్టుకు సెలవులు ఉండనున్నాయి. ఈ క్రమంలో బుధవారం పిటిషన్‌ను విచారించే అవకాశం ఉన్నది.

# ఫండ్స్ ఉంటేనే పార్టీల మనుగడ..

**మొదటిపేజీ తరువాయి**

ముందు ఎన్నికల బాండ్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పథకాన్ని రద్దు చేసిన నేపథ్యంలో కేంద్రంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా దీనిపై స్పందించారు. గాంధీనగర్.. గిఫ్ట్ సిటీలో మీడియా హౌస్ నిర్వహించిన కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ, ఈ అంశంపై సుప్రీం కోర్టు ఎలాంటి తదుపరి ఆదేశాలు ఇచ్చినా అన్ని రాజకీయాల పార్టీలు కలిసి కూర్చుకుని దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.
"అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎలక్టోరల్ బాండ్స్‌కు సంబంధించిన చర్చలో నేను పాల్గొన్నాను. వనరులు లేకుండా ఏ పార్టీ కూడా మనుగడ సాగించలేదు. కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలకు ప్రభుత్వాలే నిధులు ఇస్తాయి. ఇండియాలో అలాంటి సిస్టమ్ లేదు. అందువల్ల రాజకీయ పార్టీలకు ఆర్థిక వనరుల కోసం ఈ సిస్టం (ఎలక్టోరల్ బాండ్స్) తెచ్చాం" అని గడ్కరీ తెలిపారు.
రాజకీయ పార్టీలకు నేరుగా నిధులు అందాలన్నదే ఎలక్టోరల్ బాండ్స్ ప్రధాన ఉద్దేశమని, అధికార మార్పిడి జరిగితే సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే విరాళాలు ఇచ్చిన వారి పేర్లు వెల్లడించడం లేదన్నారు. ఏదైనా మీడియా హౌస్ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తే అందుకు స్పాన్సర్ అవసరమవుతారని, అలాగే రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకలాపాలు కొనసాగించాలంటే ఫండ్స్‌అవసరమవుతాయని ఆయన పోలిక తెచ్చారు. నిధులు లేకుండా పార్టీలు ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తాయనే వాస్తవ విషయాన్ని గ్రహించాలన్నారు. అందుకోసమే పారదర్శకమైన ఎలక్టోరల్స్ బాండ్స్ స్కీమ్ తెచ్చామన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ తెచ్చినప్పుడు తమ ఉద్దేశం మంచిదేనని వివరించారు. సుప్రీంకోర్టుకు ఏదైనా లోటుపాట్లు కనిపిస్తే వాటిని సవరించమని తమను కోరవచ్చని, దానిపై అన్ని పార్టీలతో కలిసికట్టుగా చర్చిస్తామని గడ్కరీ అన్నారు.

# కేసీఆర్ అన్న కొడుకు కన్నారావు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి**



ఈ భూమి ఓఎస్ఆర్ సంస్థ ఆధీనంలోనే ఉంది. తన ప్రమేయం లేకుండా భూమి ఎలా కొనుగోలు చేస్తారని సురేందర్‌రెడ్డి.. తరచూ ఆ సంస్థ నిర్వాహకులతో గొడవకు దిగేవాడు. ఈ విషయమై గతంలో సురేందర్‌రెడ్డి, అతని సోదరులపై కేసు నమోదైంది. తన చేతిలో నుంచి ఈ భూమి పోతే తన ప్రాధాన్యం తగ్గుతుందని సురేందర్‌రెడ్డి.. కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావును సంప్రదించాడు. తన భూమి తనకు వచ్చేలా చేయాలని కోట్ల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ డీల్‌లో భాగంగా ముందుగా లక్షల్లో డబ్బులు చెల్లించాడు. నెలలు గడుస్తున్నా.. పని కావట్లేదు. ఈ విషయమై సురేందర్‌రెడ్డి అతని సోదరులు.. ఇటీవల కన్నారావును నీలదీశారు. దీంతో ఈనెల 3న కన్నారావు, అతని మనుషులు తెల్లవారు జామున ఆ భూమిలో ఉన్న వాచ్‌మెన్‌పై దాడి చేసి, గుడిసెను దగ్ధం వేశారు. జేసీబీతో ఆ భూమి ప్రహరీని కూల్చి వేశారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. జేసీబీ డ్రైవర్, ఓనర్‌తో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కన్నారావు, జక్కిడి సురేందర్‌రెడ్డి మరికొంత మంది పరారీలో ఉన్నారు. ఈ వివాదంలో 36 మందిపై కేసు నమోదు చేశామని, పూర్తి దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడిస్తామని సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు

"ప్రభుత్వం సహకారంతోనే హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగానికి మెరుగుపడుతుంది. మెరుగైన మౌలిక వసతుల కల్పన, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులను ఆకర్షించేలా ప్రభుత్వం కృషి చేస్తుండటంతో భవిష్యత్తులో హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత పుంజుకుంటుంది. రియల్ ఎస్టేట్ రంగంపై సమగ్రమైన అవగాహన కలిగిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో... రియల్ ఎస్టేట్ రంగం మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుంది. కాకపోతే ధరణి రూపంలో వచ్చిన రెవెన్యూ పరమైన ఇబ్బందులు, త్వరితగతిన నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియ వంటి విధానాలు రియల్ ఎస్టేట్ సంస్థలకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందని, సత్వరమే వచ్చే అనుమతుల వలన బిల్డర్లు, రియల్టర్లకు ఆర్థికంగా కూడా కలిసి వస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్ అవుటర్ రింగు రోడ్డు చుట్టూరా, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు రియల్ ఎస్టేట్ రంగంలోనే గేమ్ ఛేంజర్ కానుంది. దీంతో సామాన్యుడి సొంతింటి కలలు సాకారం కావడంతోపాటు, బడ్జెట్ ఫ్రెండ్లీ స్థిరాస్తులు అందుబాటులోకి వస్తాయి. షాద్ నగర్ మున్సిపాలిటీ కేంద్రంగా హెచ్ఎండీఏ అనుమతులతో అభివృద్ధి చేస్తున్న విల్లా ప్రాజెక్టు సామాన్యుడికి లగ్జరీయస్ ప్లాట్లను మరింత చేరువ చేస్తుంది. మెరుగైన మౌలిక వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో, బెంగుళూరు హైవేకు సమీపంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు శరవేగంతో అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ కేంద్రంగా మరో విలాసవంతమైన నివాస ప్రాంతంగా మారనుంది." అంటున్న ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఈ వారం **విశాలభారతి రియల్ టాక్.**




# రియల్ పెట్టుబడుల కేంద్రంగా షాద్ నగర్

## పారిశ్రామిక కార్యకలాపాలతో శరవేగంతో అభివృద్ధి

## సీఎం రేవంత్ సారథ్యంలో హైదరాబాద్ రియాలిటీకి ఆదరణ

## ప్రభుత్వం దూరదృష్టితో నగరం నలువైపులా రియల్ ఎస్టేట్ మార్కెట్

## ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి







**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లా పరిధిలో అత్యంత వేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ ప్రాజెక్టు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కేంద్రంగా మారనుంది. సిటీకి 5060 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి సమీపంలో విస్తరించిన పారిశ్రామిక వాడలు, బెంగుళూరు హైవే, రీజనల్ రింగు రోడ్డు, భవిష్యత్తులో వచ్చే జూ పార్క్, శాటిలైట్ టౌన్ షిప్, మెట్రో రైలు విస్తరణ, కొత్తూరు ఇండస్ట్రియల్ పార్క్, ప్రతిపాదిత ఎంఎంటీఎస్ రైల్వే లైన్, అమెజాన్, నాట్కో, మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్, ఐటీ, హార్డ్ వేర్ కారిడార్లతో ఈ ప్రాంతంలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు విపరీతమైన డిమాండ్ రానుంది.

**పెట్టుబడికి అనువుగా షాద్ నగర్...**

అవుటర్ రింగు రోడ్డు లోపల విపరీతంగా పెరిగిన భూముల ధరల నేపథ్యంలో... సామాన్యుడికి అనువైన ప్రాజెక్టులు అందుబాటులో లేవు. ఈ క్రమంలో బెంగుళూరు హైవేకు సమీపంలో ఉండే ఈ ప్రాంతం రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టుల కు వేదిక, రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు నిలయంగా మారింది. అందుకే సామాన్యుడికి అనువుగా ఉండేలా అన్ని వసతులతో మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రాజెక్టును చేపట్టింది. ఇక్కడ కొనుగోలు చేసేవారి పెట్టుబడికి భరోసా ఉండటంతోపాటు, భవిష్యత్తులోనూ మంచి రిటర్న్స్ పొందే వీలు ఉంటుంది. అదేవిధంగా షాద్ నగర్ చుట్టూరా విస్తరిస్తున్న పారిశ్రామికాభివృద్ధి వలన భవిష్యత్తులో పుష్కళమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ క్రమంలో శరవేగంతో విస్తరిస్తున్న మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ అనుమతులతో కూడిన ప్లాట్లను కొనుగోలు చేయడం వలన భవిష్యత్తులో ఈ ప్రాంతంలో విస్తరించే రెసిడెన్షియల్ కారిడార్‌తో పెట్టుబడిపై మంచి ఆదాయాన్ని దక్కించుకుకోవచ్చు.

**సీఎం రేవంత్ దూరదృష్టితో ప్రణాళికలు**

సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగమే శివారు ప్రాంతాలకు మెట్రో విస్తరణ. దీంతో మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రావడం రెసిడెన్షియల్, కమర్షియల్ కార్యాకలాపాలకు ఎంతో అనుకూలంగా మారుతుంది. షాద్ నగర్ వరకు మెట్రో అందుబాటులోకి తీసుకువచ్చే ప్రణాళికలతోపాటు శాటిలైట్ టౌన్ షిప్, నగరానికి నలువైపులా ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో వెస్ట్ సిటీ తరహాలో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. ఇప్పటికే సిటీలో భారీగా పెరిగిన భూములు, నిర్మాణ ధరల దృష్ట్యా సామాన్యుడి సొంతింటి నిర్మాణం అత్యంత భారంగా మారుతున్న క్రమంలో... షాద్ నగర్ లాంటి నగర శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుంది.

**లగ్జరీయస్ విల్లా ప్లాట్లు..**

అంతర్జాతీయ పెట్టుబడులతో విస్తరిస్తున్న షాద్ నగర్ కేంద్రంగా భవిష్యత్ రెసిడెన్షియల్ సెగ్మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ప్రాజెక్టు ఎస్ఆర్ఆర్ షాద్‌నగర్ ప్యారడైజ్ కౌంటీ. 22 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల అనుమతులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్, ఓపెన్ స్పేస్, చిల్డ్రన్ ప్లే గ్రౌండ్, విశాలమైన క్లబ్ హౌజ్‌తో పాటు వీకెండ్ హౌజ్ నిర్మాణానికి వీలుగా లగ్జరీయస్ విల్లా ప్రాజెక్టుగా డెవలప్ చేస్తున్నాం. 2024 డిసెంబర్ నాటికి వినియోగదారులకు అందించేలా 150 చదరపు గజాల నుంచి 300, 600 చదరపు గజాల విస్తీర్ణంలో ఉండే విల్లా ప్లాట్ల ప్రణాళికలతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశాం. ప్రస్తుతం స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేవారికి వీలుగా చుట్టూ కంపౌండ్ వాల్, 24 గంటల సెక్యూరిటీ, ప్రధాన ద్వారంతో కూడిన ప్రాజెక్టులో విల్లాలను నిర్మించుకునేందుకు డెవలప్ చేస్తున్నాం. షాద్ నగర్ కేంద్రంగా విస్తరించిన రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడికి భద్రతనిచ్చేలా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.









# కొంపల్లి కేంద్రంగా లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు

## టాక్ ఆఫ్ ద రియాల్టీగా వాసవి ఆవాస, భువీ .. విశాలమైన ప్రాజెక్టులతో విలాసవంతమైన భవంతులు

"

-నిర్మాణ ప్రాజెక్టు ఏదైనా తమ రూటే సెపరేటు అన్నట్లుగా మార్కెట్లోకి వినూత్న రియల్ ఎస్టేట్ ప్రొడక్టులను తీసుకురావడంలోనూ వాసవి గ్రూప్ అందరి కంటే ముందుంటుంది. ఆధునిక జీవనానికి అనువుగా, సకల సదుపాయాలు, మెరుగైన రవాణా సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నిర్మాణ శైలితో సరికొత్త ప్రాజెక్టులను తీసుకువస్తూనే ఉంటుంది. అలా ఇప్పటివరకు హైదరాబాద్ నగరానికి నలువైపులా లగ్జీరియస్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను నిర్మిస్తుండగా... తాజాగా వినూత్న ప్రాజెక్టుతో వాసవి గ్రూప్ ఆవాస పేరిట మోడ్రన్ విల్లా ప్రాజెక్టు, హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ వాసవీ భువీని ఆవిష్కరించి హైదరాబాద్ టాక్ ఆఫ్ ద రియల్ ఎస్టేట్‌గా నిలిచింది. శరవేగంతో విస్తరిస్తున్న కొంపల్లి కేంద్రంగా, ఆధునాతన ఐటీ కారిడార్‌కు చేరువలో ఉన్న ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టుల గురించి వాసవి గ్రూప్ డైరెక్టర్ అభిషేక్ చందా చెప్పిన విశేషాలతో ఈ వారం **విశాలభారతి** రియల్ టాక్.



ఏడాదిన్నర కాలంలో నాలుగు భారీ ప్రాజెక్టులను నగరం నలువైపులా నిర్మించి రియల్ ఎస్టేట్ రంగంలోనే వాసవి గ్రూప్ రెట్టించిన ఉత్సాహంతో దూసుకుపోతుంది. ఇప్పటికే నగరంలో మోస్ట్ ఎమర్జింగ్ డెవలపింగ్ ప్రాంతాలను ఎంపిక చేసుకుని హైరైజ్, గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. అలా రానున్న రోజుల్లో ఐటీ కారిడార్ జోన్‌గా అభివృద్ధి చెందే కొంపల్లి ప్రాంతంలో చేపట్టినవే లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వాసవి ఆవాస, భువీ. పూర్తి అనుమతులతో ఇటీవలే ఈ ప్రాజెక్టులను మార్కెట్లోకి తీసుకువచ్చాం.

**విశాలమైన విలాసాల ఆవాసం...**

వాసవి గ్రూప్ చేపట్టే ప్రతి ప్రాజెక్టూ వినూత్నంగానే ఉంటుంది. మోడ్రన్ లైఫ్ స్టయిల్‌ను ఆస్వాదించాలనే వారికి నచ్చేలా విశాలమైన ఆర్కిటెక్చర్ ప్లాన్‌తో విలాసవంతమైన విల్లాలను నిర్మిస్తున్నాం. 4500 చదరపు అడుగులకు పైగా ఉండే ఒక్కో విల్లా కొనుగోలుదారులను సరికొత్త లోకంలోకి వెళ్లిన అనుభూతినిస్తుంది. కొంపల్లి ప్రాంతానికి వన్నె తెచ్చేలా ఈ మోడ్రన్ గేటెడ్ కమ్యూనిటీలో మొత్తం 59 లగ్జరీ విల్లాలే ఉంటాయి. ఒక్కో విల్లా సైజు 4515 చదరపు అడుగుల నుంచి 4700 చదరపు అడుగుల విస్తీర్ణంలో డిజైన్ చేయగా... కమ్యూనిటీ నివాసితులకు వీలుగా 13వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ క్లబ్‌హౌస్, మోడ్రన్ లైఫ్‌కు అవసరమైన సౌకర్యాలతో ప్రాజెక్టును చేపట్టాం. యాంఫీథియేటర్, ఇండోర్ క్రికెట్ స్టేడియం, బ్యాడ్మింటన్, యోగా స్పేస్, అవుట్ డోర్, ఇండోర్ జిమ్, చిల్డ్రన్ ప్లే గ్రౌండ్‌తో నిర్మిస్తున్నాం.





**ఎమర్జింగ్ లోకేషన్...**

మోస్ట్ ఎమర్జింగ్ లోకేషన్ లాంటి కొంపల్లి ప్రాంతానికి సమీపంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు భౌగోళికంగా రవాణా సౌకర్యాలకు చేరువలో ఉంటుంది. గుండ్లపోచంపల్లి ఎంఎంటీఎస్ స్టేషన్‌కు సమీపంలో నాగ్‌పూర్ హైవేకు నాలుగు కిలోమీటర్ల దూరంలో, గేట్ వే ఆఫ్ నార్త్ తెలంగాణకు రవాణా కేంద్రంగా ఉన్న జేబీఎస్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు 1518 కిలోమీటర్ల దూరంలో, ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ఎలివేటెడ్ కారిడార్‌కు వాసవీ ఆవాస అతి దగ్గరగా ఉంటుంది. అదేవిధంగా కొత్తగా వస్తున్న కుత్బుల్లాపూర్ ఐటీ సెజ్ ప్రాంతానికి సమీపంలో అవుటర్ రింగు రోడ్డుపైకి సులభంగా చేరుకునే విధంగా ఉండే ప్రాంతంలో ఆవాస డెవలప్ చేస్తున్నాం. రవాణా సదుపాయాలతోపాటు మెరుగైన వైద్య సేవలకు అందించే నారాయణ హృదయాలయ, ఉషా ముళ్లపూడి కార్డియాక్ సెంటర్ కూడా దగ్గరగానే ఉంటాయి.

**ఊహించిన దాని కంటే ఎక్కువే ఆదరణ..**

వాసవి గ్రూప్ చేపట్టి ప్రతి ప్రాజెక్టు కొనుగోలుదారులను విశ్వాసాన్ని పొందుతూనే ఉన్నాయి. అలా కస్టమర్లకు ఆదరణను పొందుతున్న ప్రాజెక్టులలో భువీ కూడా చేరుతుంది. ఇప్పటివరకు ఆవిష్కరించిన హైరైజ్ ప్రాజెక్టులకు ధీటుగా భువీ ప్రాజెక్టును చేపడుతున్నాం. నిర్మిస్తున్న ప్రతి ప్రాజెక్టు దేనికదే ప్రత్యేకంగా ఉండేలా నిర్మిస్తుండగా... కొంపల్లి కేంద్రంగా భువీ ఎంతో ఆకట్టుకునేలా నిర్మిస్తున్నాం. సుమారు 11 ఎకరాల విస్తీర్ణంలో విలాసవంతమైన భువీని 65శాతం ఓపెన్ స్పేస్‌తో నిర్మిస్తున్నాం. 17 అంతస్తుల 8 టవర్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు సరితూగేలా భారీ క్లబ్ హౌజ్‌లను 1200 మంది కుటుంబాలకు సరిపోయేలా అందిస్తున్నాం. ఈ ప్రాజెక్టు సమీపంలోనే మహీంద్ర వర్సిటీ, మల్లారెడ్డి విశ్వవిద్యాలయంతోపాటు, డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్, సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా, 6 కిలోమీటర్ల దూరంలోనే బయోటెక్ పార్క్ , జీడిమెంట్ల ఇండస్ట్రీయల్ ఎస్టేట్ కూడా ఉన్నాయి. అదేవిధంగా కుత్బుల్లాపూర్‌కొంపల్లి సమీపంలో వస్తున్న ఐటీ సెజ్‌తో ఈ ప్రాజెక్టు విపరీతమైన డిమాండ్ వస్తుంది. ప్రస్తుతం కొనుగోలు చేసిన వారికి ప్రాజెక్టు పూర్తయ్యే సరికి తక్కువలో తక్కువ 1015శాతం పెరుగుదలకు ఆస్కారం ఉంది.





# నీటి ప్రాధాన్యతపై సిఎస్ఏ అవగాహన

**నూతనకల్ , విశాలభారతి:** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా సాంఘీక సేవ సంస్థ (సి ఎస్ ఏ) ఆధ్వర్యంలో శనివారం నూతనకల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ సిస్టర్ స్వర్ణ పాల్గొని నీటి ప్రాధాన్యతను వివరించారు. విజయమేరి విద్యార్థులతో సూర్యాపేటదంతాలపల్లి ప్రధాన రోడ్డుపై నీటిని పొదుపుగా వాడుకుందాం అంటూ నినాదాలచేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విజయమేరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా, సంస్థ వాలేంటర్ సాబాది రమణ, యాదగిరి, కిరణ్, నాగరాజు, ముభీనా తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాడాలి

- సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** నూతనకల్ మండల కేంద్రంలోని తోట్ల మాల్సుర్ స్మారక భవనంలో కామ్రేడ్ షహిత్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతిని సిపిఎం పార్టీ
ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భం గా సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఫాసిస్టూ మతోన్మాదాన్ని విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసు సైదులు ,కందాల కృష్ణా రెడ్డి , ఎర్ర ఉప్పల్ రెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,బాణాల మధుసూదన్ రెడ్డి , జటంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం

**నూతనకల్ విశాలభారతి:**
భగత్ సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకమని ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పివైఎల్ మండల నాయకులు ఉప్పుల మణికుమార్
అన్నారు. శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు), ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో నూతనకల్ మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశోజు మధు, ఉప్పుల మణికుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం ను గడగడలాడించిన గొప్ప పోరాటయోదుడని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదం నుండి విముక్తి పొందడానికి పోరాటాలే ఏకైక మార్గమని, గాంధీయవాదాన్ని తిరస్కరించిన పోరాటయోధుడని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దం శ్రీను, ఐఎఫ్ టి యు నాయకులు నకరికంటి శ్రీను, రవి, పి వై ఎల్ నాయకులు బత్తిని కళ్యాణ్, కిరణ్, సాయి, గణేష్, సందీప్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మాదిగలకు న్యాయం చెయ్యాలి

- వరంగల్ ఎంపి మాదిగలకు ఇవ్వాలి
- కంటోన్మెంట్ అసెంబ్లీ పిడమర్తి కి కేటాయించాలి.
- మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు



**మణుగూరు, విశాలభారతి:**
త్వరలో జరగనున్న పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ప్రాదాన్యత ఇస్తూ రెండు స్థానాలను మాదిగలకు కేటాయించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని గత మూడు సంవత్సరాలుగా కంటోన్మెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు ఉన్నత విద్యావంతుడు డా. పిడమర్తి రవికి త్వరలో జరగనున్న కంటోన్మెంట్ అసెంబ్లీ సీటు ఇవ్వాలని అలాగే వరంగల్ పార్లమెంట్ సీటు మాదిగలకు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు పన్నెండు శాతం రిజ్వేషన్లను అందించాలని గత పది సంవత్సరాలుగా విశ్రమించకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని, అలాగే తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా రెండు పర్యాయాలు పదవిని చేపట్టి దళితులకు తమ వంతు సేవ చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని పార్టీలతో సంబంధాలు కలిగిన పిడమర్తి రవికి కంటోన్మెంట్ అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చి మాదిగలకు తగు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. అతి తక్కువ జనాభా కలిగిన సహచర మాల సోదరులు రాష్ట్రంలో పదిహేను లక్షల మంది జనాభా మాత్రమే ఉన్నారని. అయినా కాంగ్రెస్ పార్టీ వారికి పెద్ద పీట వేసిందని అత్యధిక మాదిగ జనాభా కలిగిన నాగర్ కర్నూల్, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాలను రెండు మాల సోదరులకు కేటాయించి వారికి పెద్ద పీట వేసిందని అన్నారు. కావునా ఇకనైనా కాంగ్రెస్ పార్టీ కి మాదిగల మద్దతు కావాలంటే సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత సంఘాలు కూడా పిడమర్తి రవి కి మద్దతు పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ గుర్తించాలని కోరారు

# మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిను అత్యంత మెజార్టీతో గెలిపించాలి

- జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్



**కూకట్ పల్లి,విశాలభారతి:**
కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి కాలనీ 5వ ఫేస్ పార్క్ నందు మోడీ మీట్ గ్రీట్ కార్యక్రమంలో బాగంగా బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ ఈటెల రాజేందర్ ను సాదరంగా ఆహ్వానించారు.కొద్దిసేపు పార్క్ లోని వాకర్స్ మరియు జనసేన నాయకులు, బీజేపి నాయకులతో కలసి అల్పాహారం చేశారు.
మాజీమంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో స్వయంగా భారత ప్రధాన మంత్రి మోడీ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని తెలిపారు. యావత్ తెలంగాణ మోడీ ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదన్ని నిజం చేయాలని.. దాంట్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పి వారు సమర శంఖం పురించండం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీ కళ్ళ ముందు కదలాడుతుందని, ఏ అకుంఠిత దీక్ష కోసమైతే పోరాడేమో అదంతా మీ కళ్ళ ముందు ఉందని, తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయం కూడ మీరు చూశారని, మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చానని, ఇక్కడ బిగ్గెస్ట్ ఛాలెంజ్ నిరుద్యోగమని, భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో మేక్ ఇన్ ఇండియా ను మేడిన్ ఇండియా అనే నినాదంతో ఈ నియోజక వర్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట ఇస్తున్నానని అన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు ఉంది కాబట్టి దరఖాస్తు పెట్టి దండం పెట్టే అవసరం లేకుండా మీ బిడ్డగా వాటిని పరిష్కారం చేస్తానని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.
అనంతరం జనసేన పార్టీ ఆఫీస్ లో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రేమ కుమార్ పిలుపు మేరకు జనసేన పార్టీ ఆఫీస్ కు ఈటెల రాజేందర్ విచ్చేసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# వర్గీకరణపై కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టాలి

- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ

**విశాలభారతి:చేవెళ్ల:** ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల బాబు మాదిగ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేవీఆర్ కార్యాలయంలోఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంట్లోనొల్ల నర్సింహ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయమైన పోరాటం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం విజయ తీరాలకు చేరుకుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 7గురు జెడ్జిలతో కూడిన ధర్మాసనం వర్గీకరణపై 3రోజుల పాటు విచారణ జరిపి అతి తొందరలో జడ్జిమెంట్ వెలువడనుందని తెలిపారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం చెరవతో సానుకూలమైన తీర్పు వస్తుందని సుప్రీం కోర్టు పై కేంద్ర ప్రభుత్వం పై సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పక్షాన మాదిగలు ఉప కులాల ప్రజలు అండగా నిలబడాల్సిన వసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. నాయకులు ప్రత్యేక శ్రద్ధతో గ్రామాల్లో సోషల్ మీడియాలో బలంగా ప్రచారం చేయాలని వారికి సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రచార కమిటీ ఎన్నికోవడం జరిగింది. ఇన్చార్జిగా క్యాసారం శంకర్ రావు మాదిగ, కో ఇన్చార్జీలుగా కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, బ్యాతల శివ శంకర్ మాదిగ, భాను ప్రసాద్ మాదిగ సభ్యులుగా బండ్లగూడెం శ్రీనివాస్ వెంకటయ్య మాదిగ, ప్రవీణ్ కుమార్ మాదిగ, మహేందర్ మాదిగ ఈ కార్యక్రమంలో మాల్లెల శివ ప్రసాద్, లక్ష్మయ్య, నర్సింలు, మహేందర్, చందు, నరేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న లడ్డూ ప్రసాదం అందజేత

**విశాలభారతి:వేములవాడ:**
నూతనంగా దేవాదాయ శాఖ కమిషనర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన యం హన్మంతరావును శనివారం రాజన్న ఆలయ ఈవో ఈఓ డీ. కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ ఎం. హన్మంతరావుకు రాజన్న లడ్డు ప్రసాదం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వేద పండితులు ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేశ్, సీసీ ఎడ్ల శివ సాయి ఉన్నారు.



# వేములవాడలో ఫ్లాగ్ మార్చ్


- రూ. 50 వేల కంటే ఎక్కువ నగదుకు పత్రాలు తప్పనిసరి
- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

**విశాలభారతి:సిరిసిల్ల:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రత్యేక కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో కలసి వేములవాడలో శనివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తిప్పాపూర్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం నమ్మకం కల్పించడంలో భాగంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టిసారించి ప్రత్యేక బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో 6 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాక జిల్లా పరిధిలో డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే ఆ నగదు సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలు రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు సీఐలు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్ఐ లు పృథ్వీధర్ గౌడ్, అంజయ్య, రాజు, జిల్లా పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రాడ్యుయేషన్ డే

హనుమకొండ జిల్లా ఫాతిమా నగర్ లోని సెయింట్ గాబ్రియల్స్ హై స్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ పోలిశెట్టి ఆంటోనీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు క్రమశిక్షణ, గౌరవం, మంచి విద్యాబుద్ధులు అలవర్చుకుంటే గొప్ప విద్యావంతులుగా రాణిస్తారని పేర్కొన్నారు. విశాలభారతి:హన్మకొండ



# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాల తరలింపు

**విశాలభారతి: షాబాద్:** ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండా ట్రాక్టర్‌లో విద్యుత్ స్తంభాలు తరలిస్తున్నారు. షాబాద్ మండలం హైతాబాద్ సబ్ స్టేషన్ నుంచి నాగరగూడ మీదుగా షాబాద్ కు తరలిస్తున్నారు. జాతీయ రహదారులకు లింకు రోడ్ అయినకంది షాద్‌నగర్ రహదారిపై ప్రతినిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండా ట్రాక్టర్‌లో విద్యుత్ స్తంభాలు తరలించడంతో ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



# మిల్లెట్స్‌పై అవగాహన

**విశాలభారతి:వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 1వ,2వ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు సంయుక్తంగా ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు నందిని, సునీత లు మాట్లాడుతూ చిరు ధాన్యాలతోనే పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతుందని, చిరు ధాన్యాలను క్రమం తప్పకుండా అందించాలని సూచించి, మిల్లెట్ ఆహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా మల్లవ్వ, ఆశా కార్యకర్త లత,బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని రంగా రెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి, ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మసాబ్ చెరువు కట్టపై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు , సుఖ్ దేవ్ ల 93వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు యువతకు ఆదర్శమని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటంలో దేశ యువకులందరినీ కలుపుకొని తెల్లదొరలను తరిమికొట్టే దానికి ఆయన జీవితాన్ని త్యాగం చేశాడని, ఆయన కోరుకున్న నిజమైన సమాజం రావాలంటే యువత పరుల కోసం పనిచేయాలని స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.

నేటి సమాజంలో యువత పెడదారిన పడుతున్న వాళ్ళందరి సక్రమమైన మార్గంలో పెట్టడానికి, సమాజం కోసం పని చేయడానికి ప్రోత్సహించడం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ప్రయత్నం చేస్తున్నాయన్నారు. మహనీయుల ఆశయాలను, త్యాగాలను విద్యార్థుల్లోకి, యువతలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు బి. శంకర్, పి.జగన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి డి.కిషన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, సీఐటీయూ నాయకులు సత్యనారాయణ ఆశీర్వాదం, యాదగిరి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు చరణ్, శివ, శ్రీకాంత్ , తరంగ్, స్టాలిన్, అరవింద్, వంశీ, వేణు, సిద్ధు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలి
- టియుడబ్ల్యూజే (ఐజేయు) సూర్యాపేట జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ



**సూర్యాపేట,విశాలభారతి:** మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తున్నదని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు అనుబంధం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్ట్ షాహిద్ భగత్ సింగ్, శివరాం రాజ గురు, సుఖదేవ్ థాపర్ లు అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతిని చేశారు. ఈ సందర్భంగా బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం పొంది స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా జర్నలిస్టులు సంక్షేమం, హక్కుల విషయంలో కేంద్రంతో కొట్లాడాల్సి రావడం మీడియా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయకుమార్ జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి తల్లాడ చందన్, జిల్లా ఉపాధ్యక్షులు దేవరశెట్టి వేణుమాధవ్, వల్లపట్ల రవీందర్, షేక్ రషీద్, ఉయ్యాల నరసయ్య పల్లె మని బాబు, రమేష్, నజీర్ జహీర్, రామచంద్ర రాజు, వల్దాస్ ప్రవీణ్ కుమార్, నకిరేకంటి సైదులు, వెంకటేష్, విక్రమ్ నాయక్, కంఠం గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఆధ్వర్యంలో ధూపాటి శ్యాంబాబు, దుర్గం బాలు, తప్పి అనిల్, చిలుకల చిరంజీవి, ప్రభు కుమార్, వెంకట్ గౌడ్ లు ఈ నిరసన కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహేష్ యాదవ్



**తొర్రూరు, విశాలభారతి:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ తొర్రూరు పట్టణ అధ్యక్షులు బసనబోయిన మహేష్ యాదవ్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో తొర్రూరు పట్టణం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చే విధంగా యువత కృషి చేయాలన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 4 గ్యారంటీలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వరంగల్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి 50 వేల పై మెజార్టీ వచ్చేందుకు కాంగ్రెస్ యూత్ నాయకులు కృషి చేయాలని కోరారు.




# త్రాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులు చేపట్టాలి

- ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు.

**నడిగూడెం విశాలభారతి..** ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మండలంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు, గ్రామాల్లో బోరింగులు ,ఓవర్ హెడ్ ట్యాంకులను అధికారులు పర్యవేక్షించాలని, ఎక్కడైనా తాగునీరు అందని ప్రదేశాలకు గ్రామపంచాయతీ ట్యాంకర్లను ఉపయోగించి నీటి సరఫరా చేయాలని కోరారు.ఈసమావేశంలో, జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, తాసిల్దార్ హేమమాలిని,ఎంపీడీవో ఇమామ్, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు పళ్ళ నర్సిరెడ్డి, గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, గుండు శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదరికం లేని సమాజం కోసం ఉద్యమిద్దాం

- అదే భగత్ సింగ్ కి ఘనమైన నివాళి.

**నడిగూడెం,విశాలభారతి:** పేదరికం లేని సమాజం కోసం ఉద్యమించడమేభగత్ సింగ్ కి ఘనమైన నివాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. భగత్ సింగ్ చేసిన త్యాగాలు నేటి యువత గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. భగత్ సింగ్ అంటే యువతకు ఉత్తేజమని ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అసమానతలు దోపిడి పై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కొరట్ల బ్రహ్మయ్య, కాసాని రాంబాబు, వినోద్, ఉపేందర్, చంటి, గణేష్, వంశీ తదిరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరా బంద్

**శాలిగౌరారం,విశాలభారతి:** శాలిగౌరారం మండలం ఆకారం, భైరవునిబండ, వల్లాల, వంగమర్తి లోని 33/11 kv విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం రోజున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శాలిగౌరారం transco AE శ్రీధర్ తెలిపారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ల లో మరమ్మత్తులు చేస్తున్నందున . ఆదివారం ఉదయం 700 నుండి 12 మధ్యాహ్నం వరకు అన్ని గ్రామాల్లో విద్యుత్ కి అంతరాయం కలుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# ప్రతి పరిక్ష కేంద్రానికి ఒక స్పెషల్ ఆఫీసర్

- మూడు పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలి.
- పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదు.
- జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు

**సూర్యాపేట,విశాలభారతి:** ప్రతి పరిక్ష కేంద్రానికి ఒక స్పెషల్ ఆఫీసర్ నియమించడం జరిగిందని,మూడు పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదని సూర్యాపేట జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాలోని పెన్పహాడ్ గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. జిల్లాలోని 67 పరీక్ష కేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్ నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జరగబోవు మూడు పరీక్షలు స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఆక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. సెల్ఫోన్ అనుమతించవద్దని, అందరి విద్యార్థులను తనిఖీ చేసి తదుపరి పరీక్షా కేంద్రాలకు అనుమతించాలని కలెక్టర్ చీఫ్ సూపరెండెంట్ డిఎస్ వెంకటయ్య కు తెలిపారు. పాఠశాలలోని అన్ని పదవ తరగతి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం లోక్ సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. 145, 146,147 పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పన త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. భద్రతాపరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీఫ్ సూపర్డెంట్ డిఎస్ వెంకటయ్య ,డివో డి వెంకన్న, తాసిల్దార్ మహేందర్ రెడ్డి,అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

- ఏఈ సైదా

**నడిగూడెం,విశాలభారతి:** నేడు నడిగూడెం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేతకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ షేక్ సైదా కోరారు. గ్రామంలో గల కరెంటు తీగల కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించుట కొరకు 240324 న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# పిల్లలమర్రిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో శనివారం నాలుగో రోజు భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. యజ్ఞాచార్యులు మరింగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో నూత్తందారి చాత్తుమర్రై, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ కరణం, అంకురారోపణ, హోమం, ధ్వజ అవరోహణం, బలిహరణం, గరుడముద్ద, బేరి పూజ, దేవతాహ్వానం, హోమం, నిత్యపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీగా గెలిపించండి

- తోడు నీడగా ఉంటా
- మహబూబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్

**భద్రాచలం,విశాలభారతి:** భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఆనాడు ఎంపీగా కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు.నిధులు మంజూరు చేయించడంలో ఎంతో కృషి చేశానని ఉద్యోగ నియామకాలు కార్మిక కర్షకుల పట్ల అంకితభావంతో పనిచేశానని పేర్కొన్నారు. అందుకే ఈసారి మళ్లీ సోనియమ్మ టికెట్ ఇచ్చి పంపించిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.



# భగత్ సింగ్ ఆశయసాధనకై ఉద్యమిద్దాం

- కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు.

**బయ్యారం విశాలభారతి:** బయ్యారం మండలంలోని గంధంపల్లిలో షా హీద్ భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల, 93వ, వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పివైఎల్, పి డి ఎస్ యు, ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం ఎస్ డి ఎల్ సి కార్యదర్శి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. స్వాతంత్రం కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజవాదంపై సోషలిస్టు భావజాలంతో వీరోచిత పోరాటం చేసిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ అని అన్నారు. నాటి యువతరంలో దేశభక్తిని ధైర్య సహసాలను నింపి విప్లవ బీజాలను నాటి లక్షలాది మంది యువతకు స్ఫూర్తిగా నిలిచి, 23 సంవత్సరాల యవనములో దేశం కోసం చిరునవ్వుతో ఉరితాడును ముద్దాడిన ధైర్య సాహసి భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల నాయకులు మాచర్ల సైదులు,జలగం అన్వేష్, శంకర్,వెంకన్న, కృష్ణ,నిరంజన్,రాములు,చంద్రు,దబ్బావెంకన్న, వీరన్న,శ్రీను, రమణారెడ్డి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# త్రాగు నీటి సమ్యలు లేకుండా చర్యలు చేపట్టాలి

- ఎంపిపి ఆశ శ్రీకాంత్ రెడ్డి

**మోతె, విశాలభారతి:** త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండల శ్రీ శక్తి భవన్ లో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతు వేసవి కాలంలో త్రాగు నీటి సమస్యతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాల కార్యదర్శిలు అందుబాటులో ఉండి ఎప్పుడు ఏ సమస్య ఉన్న వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. వేసవిలో చెరువులలో నీటి నిల్వలు తగ్గి పోవడం తో చెరువులో మట్టిని రైతుల పొలాలకు తోలుకోవాలని భూమిలో సారం పెంచుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశం లో ఓ అర్ యస్ ప్యాకెట్లు అందు బాటులో ఉంచి వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్త లు తీసుకునే విధంగా ప్రతి ఊరు లో ఆశ కార్యకర్తను ఏర్పాటు చేయాలని అధకారులను ఆదేశించారు .ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పందిళ్ళ పల్లి పుల్లా , వైస్ యం పి పి సునీత మల్లా , తహశీల్దార్ సంగ , యం పి డి ఓ హారి , సూపరింటెండెంట్ వెంకటా , యం పి టి సి లు కాంపాటి , విద్యా వతి వెంకట్ , సంద్ర పద్మ మధు మద్ది మధు సుదన్ , కవిత మండల వైద్యాధి కారి నాగరాజు, ఇరిగేషన్ ఏ ఇ , ఎ పి యం వెంకయ్య , పి ఓ నాగేష్ అయ గ్రామాల కార్యదర్శి లు కల్పన రేణుక కవిత , సోందు తదితరులు పాల్గొన్నారు.

# వెనకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగాలి

- నాగరిగారి ప్రీతం



**కూకట్ పల్లి ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నాగరిగారి ప్రీతంకు శనివారం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీటకోరు కృష్ణ, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, ఫతేనగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధురి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎల్ నర్సింగ్ రావు, యువజన కాంగ్రెస్ నాయకుడు చీటకోరు నరేందర్, తెలంగాణ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు, తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**కూకట్ పల్లి,విశాలభారతి:** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ లో నిర్మల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి మహిళలకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్త్రీలు ప్రతి కష్టాన్నిధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని హితవు పలికారు. ప్రభుత్వం అందించే తోడ్పాటుతో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలన్నారు. త్వరలో ఖర్ద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తునట్టు తెలిపారు. ఆసక్తిగల మహిళలు కుట్టు శిక్షణ పొంది స్వయం ఉపాధితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో జయసుధ, లక్ష్మి, శ్రీదేవి, మధులత తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**శాలిగౌరారం,విశాలభారతి:** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సీడీపీఓ అస్రా అంజుమ్ అన్నారు. శాలిగౌరారం, పెర్కకొండారం సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో సీడిపిఓ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు,పిల్లల తల్లులకు, కిషోర బాలికలకు పోషకహార ప్రాముఖ్యతను వివరించారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టిస్తే పోషకాలు అందుతాయని అస్రా అంజూమ్ తెలిపారు.పెర్కకొండారం అంగన్వాడీ 1 లో పిల్లలకు అక్షరాబ్యాసం,శాలిగౌరారంలో గుర్భిణీలకు శ్రీమంతం చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు జ్యోతి, భవాని,ప్రేమ్ సాగర్, అంగన్వాడీ టీచర్లు అంజమ్మ సంధ్య, విమల,కరుణ, మంగమ్మ,శ్రీలత, మల్లమ్మ,సావిత్రి, రేణుక, యల్లమ్మ, అమరావతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## మోడీకి జేబు సంస్థగా ఈడి

- ఏటీఎం కార్డుగా మారిన కార్పొరేట్ కంపెనీలు.
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:** దేశ ప్రధాని నరేంద్ర మోడీకి జేబు సంస్థలుగా ఈడి, ఏటీఎం కార్డుగా కార్పొరేట్ కంపెనీలు మారాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటమి భయంతో బిజెపి ప్రభుత్వం నరేందర్ మోడీ వెంటాడి తమ చేతుల్లో ఉన్న నిఘా సంస్థలను ఉసిగొలిపి అనేక దాడులు, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి అనేది కూడా చూడకుండా కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై కక్షగట్టి, గవర్నర్ల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు సాగకుండా అడ్డుపడుతూ ఆటంక పరుస్తున్నారని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న మతోన్మాద చర్యలను వ్యతిరేకించిన రచయితలపై, ప్రజాస్వామిక వాదులపై దాడులు, దౌర్జన్యాలు, హత్య లు, అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టి ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదు లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి పాల్గొన్నారు.




## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.

**కురవి, విశాలభారతి:** అవినీతి, మతోన్మాదంపై యువత భగత్ సింగ్ పోరాట స్పూర్తితో ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతావని స్వేచ్ఛ, స్వాతంత్రాల కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదంపై సోషలిస్టు భావజాలంతో విరోచిత పోరాటం సలిపిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్, నాటి యువతలో దేశభక్తిని, ధైర్య సాహసాలను నింపి, విప్లవ బీజాలను నాటి లక్షలాది మంది యువతకు స్పూర్తిగా నిలిచాడని అన్నారు. 23 సంవత్సరాల యవ్వనములో దేశం కోసం చిరునవ్వుతో ఉరితాడును ముద్దాడిన ధైర్యసాహసి భగత్ సింగ్ అని కొనియాడారు. దోపిడీ రహిత సమ సమాజ నిర్మాణ ఆశయ సాధన కోసం భగత్ సింగ్ నిస్వార్ధ త్యాగనిరతి నేటి యువతకు ప్రేరణ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, దూది కట్ల సారయ్య, నిలుగొండ నాగేశ్వరరావు, బొల్లం అనిల్, విజయ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ బలిదానమే దేశ భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** దేశ దాస్య శృంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలనే పణంగా పెట్టిన గొప్ప దేశభక్తుడు షాహిద్ భగత్ సింగ్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసి నాటి దేశభక్తులందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని వ్యక్తిగత అభివృద్ధిని సాధిస్తూ దేశాభివృద్ధిలోనూ పాలుపంచుకోవాలన్నారు. భగత్ సింగ్ బలిదానం దేశ భవిష్యత్ తరాలకు స్వేచ్ఛను అందించేందుకు ఉపయోగపడిందన్నారు. ఇలాంటి స్వేచ్ఛను యువత దుర్వినియోగం చేయరాదన్నారు. భగత్ సింగ్ తో పాటు ఉరికంభమెక్కిన రాజ్ గురు, సుఖదేవ్ లు కూడా చిరస్మరణీయులని, బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సునీల్ యాదవ్, గూడెపు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, సీపీఐ నాయకులు గూడెపు కొండల్ రావు, సీపీఐ నాయకులు వెంకట్ రెడ్డి, మేకల సుదర్శన్, వీరస్వామి, మేకల రమేష్, గోవింద్ గౌడ్, కృష్ణవేణి, జ్యోతి, మేఘ, తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల కోసం జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

- జర్నలిస్టులకు భద్రత, రక్షణకై ప్రత్యేక చట్టాలను రూపొందించాలి
- జర్నలిస్టుల హక్కుల సాధనకై ఉద్యమించి సాధించుకుంటాం

**వనపర్తి, విశాల భారతి:** జర్నలిస్టుల కోసం జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు శాంతి భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని టి యుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శనివారం జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో TUWJ (iju) ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకొని ధర్నా చేశారు. అంతకుముందు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు చిత్రపటాలకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు, జాతీయ నాయకులు మాల్యాల బాలస్వామి, ప్రశాంత్, ఉషన్నలు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలని, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (NEC) సమావేశంలో షాహిద్ భగత్ సింగ్ అమరవీరుడు అయిన మార్చి 23న మూడు ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. చాలా కాలంగా ప్రభుత్వం ముందు పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు,డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ మేరకు మీడియా సమస్యల మొత్తం సమస్యలు పరిష్కరించడానికి కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేస్తే సమాధానం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యపై గళం విప్పుతానని, వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వల్లే జర్నలిస్టులు కు న్యాయం జరుగుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులకు మీ విన్నపాలను సమర్పించి కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులపై సానుకూలత గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్లు, పొర్ణ రెడ్డి శ్రీనివాసరావు, జగత్ పల్లి రాజు, నాకొండ యాదవ్, వెంకట్ గౌడ్, రాజేందర్, ఉర్దు కమల్ రాజు, గంధం దినేష్, భాస్కర్, మోహన్, విజయ్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



## నాతరి స్వామికి ఘన సన్మానం

**బెల్లంపల్లి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి కన్నాల గ్రామ పంచాయతీ లోని నాతరి స్వామి, నివాసంలో ఎస్ ఆర్, పూర్ పీపుల్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిలుముల రవితేజ, ఉపాధ్యక్షులు శనిగరపు రాజేష్, సెక్రటరీ రాసకొండ శ్రీకాంత్, టిపిసిసి క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పునర్ వైభవం తీసుకురావడంలో బెల్లంపల్లిలో అన్ని మండలాలలో తిరుగుతూ, తనవంతు సహాయం చేస్తూ, ప్రజలను కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వనీయత కలిగేటట్టు చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి, విశాల భారతి:** మదనపూర్ మండలం దంతనుర్ గ్రామంలో ప్రబలిన విష జ్వరాలను నివారించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ ఆదేశించారు. గత కొన్ని రోజులుగా దంతనుర్ గ్రామ ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నందున శనివారం ఉదయం కలెక్టర్ వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించి జిల్లా వైద్య శాఖ, రెవెన్యూ శాఖలకు పలు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను దంతనుర్ గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. మెడికల్ క్యాంపు నిర్వహించి క్యాంపులో అవసరమైన వైద్య సిబ్బంది 24 గంటల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ రాజ్ అధికారిని అదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దంతనూర్ వెళ్లి వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు.



## మడ్ ఫోర్ట్ హర్ట్స్ కాలనీ లో శ్రీగణేష్ పర్యటన

**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో మూడు వార్డ్ ముడ్ ఫోర్ట్ హార్ట్స్ లో కాంగ్రెస్ నాయకుడు శ్రీ గణేష్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తివాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ తాను గెల్చిన వెంటనే ఇందిరమ్మ స్పూర్తితో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో, సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మడ్ ఫోర్ట్ కాలనీ అధ్యక్షుడు ఉత్తరయ్య, స్థానిక బస్తినాయకులు, మహిళలతో కలిసి పూలమాల వేసి, శాలువతో శ్రీ గణేష్ ని సన్మానించి రాబోయే బై ఎలక్షన్ లో మా పూర్తి మద్దతు మీకే అని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.



## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ స్మరణలో సాయిభోజన్

- బెల్లంపల్లిలోని అన్నదానం

**బెల్లంపల్లి, విశాల భారతి:** బ్రిటిష్ వారికి నిద్ర లేకుండా చేసిన అతివాద సమరశీలురు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్మరణలో బాయి జమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించినట్లు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఆ ముగ్గురు మహనీయుల వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్, కాల్ టెక్స్, బజార్ ఏరియా తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం సమయంలో గుప్త దాత, సీనియర్ ఉపాధ్యాయుల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బిక్షకులు ఆటో డ్రైవర్లు బాటసారిలో ప్రయాణికులు ఆయాచోట్ల అన్నదానాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**మహనీయుల పేరిట అన్నదానం ఆనందకరం:** భారత స్వాతంత్ర ఉద్యమంలో ఉదృత స్థాయిలో పోరాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పేరిట అన్నదానం చేయడం ఆనందకరంగా ఉందనిబాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు ఈగురపు భాస్కర్, సేవకులు దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



## దేశంకోసం ప్రాణాలొడ్డిన భగత్ సింగ్ యువతకు దిక్సూచి

**వనపర్తి, విశాల భారతి:** దేశ విముక్తి కోసం ఉరికొయ్యను ముద్దాడి, ప్రాణాలను పణంగా పెట్టిన షాహిద్ భగత్ సింగ్ దేశ యువతకు దిక్సూచని కవి జన జ్వాల రాధాకృష్ణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యుడు గంధం నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి జిల్లా గ్రంథాలయంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జనజ్వాల తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్రం కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీ సంస్థను స్థాపించి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ యువకెరటం భగత్ సింగ్ అని అన్నారు. త్యాగం, పోరాటం, గుండె నిబ్బరం, పట్టుదల యువత అలవర్చుకోవాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పదిమందికి స్టడీ పాడ్ లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు జె రమేష్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, నాయకులు పాల్గొన్నారు.




## గోమాస శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేయాలి

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో నేతకానీ మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు పొట్టల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నేతకానిలకు ప్రత్యేక గుర్తుంపుకోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి గోమాస శ్రీనివాస్ అని అన్నారు. ఎస్సి లలో నేతకానిలకు గుర్తుంపులేక వెనుకబడి పోయారు అని గ్రహించి వారికి ప్రత్యేక గుర్తింపు తీస్కొని వచ్చి మన జాతికి ఎంతో సేవ చేసారని కోనియాడారు. అయన చేసిన సేవలను గుర్తించి జాతీయ పార్టీ అయిన భారతీయ జనత పార్టీ పెద్దపెల్లి ఎంపి టిక్కెట్ ఇచ్చి నేతకాని సమాజాన్ని గుర్తించినందుకు బి జె పి రాష్ట్ర, జాతీయ నాయకులకు మా నేతకాని సమాజం తరుపున ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు. గోమాస శ్రీనివాస్ ని పార్టీలకు అతీతంగా అందరం ఏకమై సైనికులలాగా పని చేసి పెద్దపల్లి ఎంపి గా భారీ మెజార్టీతో గెలిపించి మన సమాజం అందరం నరేంద్ర మోడీ గిఫ్ట్ గా ఇవ్వాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆకుదారి కుమార స్వామి, జైపూర్ యూత్ మండల అధ్యక్షులు సేగ్గం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత దారుణ హత్య



**ఆర్మూర్, విశాల భారతి:**పట్టపగలే వివాహిత దారుణ హత్యకు గురైన ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. సంతోష్ నగర్ కు చెందిన లాస్య (21) తన అత్త చిన్నుబాయితో కలిసి స్థానికంగా నివాసం ఉంటుంది. శనివారం అత్త చిన్ను భాయి బయటకు వెళ్ళగా ఏడు నెలల చిన్నారితో కలిసి లాస్య ఇంట్లో ఉంది. మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని దుండగులు ఆమె గొంతు కోసి దారుణంగా హతమార్చారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హత్య జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పట్టణ సీఐ రవికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. లాస్య భర్త రాకేష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశంలో ఉంటున్నారు. ఈ ఘటనతో కాలనీలో ప్రజలు ఉలిక్కిపడ్డారు.

హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జీతాలు ఇవ్వకుంటే జీవనం ప్రశ్నార్థకం

- వేతనాలకై ఏప్రిల్ ఒకటి నుండి సమ్మెకు పిలుపు



**వనపర్తి, విశాల భారతి:**ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే కార్మికుల జీవనం గడిచేది ఎట్లా అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పరిధిలోని ఖిల్లా ఘనపూర్, ఆత్మకూర్,రేవల్లి, విపనగండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాల పారిశుద్ధ్య, సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల 7 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని లేనిచో వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటి నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నామని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజ్ కుమార్ కార్యాలయ వైద్య సిబ్బందికి డిమాండ్ నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు సంబంధించిన రేవల్లి, ఖిల్లా ఘణపూర్, ఆత్మకూర్,వీపనగండ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు దాదాపు 7 నెలలుగా వేతనాలు అందడం లేదని దీనితో కార్మికులు నరకయాతన పడుతున్నారని అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఆసుపత్రి కార్మికులు ఏప్రిల్ 1 నుండి సమ్మె నిర్ణయానికి వచ్చారని ఇప్పటికైనా ఆసుపత్రి కార్మికుల ఆకలి గోస చూసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈనెల 30 వరకు పెండింగ్ వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మెడికల్ యూనియన్ నాయకులు గంధం శీను, నరసింహ, వివిధ సామాజిక ఆరోగ్య కేంద్రాల కార్మికులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు వాటర్, ఆరంజ్ జ్యూస్ పంపిణీ

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని జడ్పీ పి పి ఎస్ హై స్కూల్ లో తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో అరిమడ్ల తిరుపతి పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాసే ముందు.. పరీక్ష రాసి వచ్చిన అనంతరం విద్యార్థుల దాహాన్ని తీర్చేందుకు మినరల్ వాటర్ చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ఐ తిరుపతి, తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్, సందీప్, శివ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన కల్వకుర్తి నాయకులు

**కల్వకుర్తి, విశాల భారతి:**తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, చిమ్మల శ్రీకాంత్ రెడ్డి, శంకర్ నాయక్, తలసాని పాండురంగా రెడ్డి, ముత్యాల్ రెడ్డి లు ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రితో రైతు బంధు, పాల బిల్లు సకాలంలో రావడంలేదని, పాడి రైతులకు 4 రూపాయల ప్రోత్సాహకం త్వరగా ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.



# భగత్ సింగ్ మార్గంలో నడవాల్సిన అవసరం యువతపై ఉంది

**కల్వకుర్తి, విశాల భారతి**:బ్రిటిష్ వలస వాదుల గుండెల్లో సింహస్వప్నం, స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువకిశోరం సర్దార్ షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి ని మార్చల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులోనే ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖదేవ్ అని అన్నారు. భగత్ సింగ్ ఆర్థిక సమానత్వమే కాకుండా సామాజిక అసమానత్వానికి మూలమైన కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడని అన్నారు. యువత మనువాద భావజాలంపై, అన్యాయాలపై స్పందించాలని దోపిడీ అక్రమాలు అన్నిటిపై నిత్యం పోరాడుతూ భగత్ సింగ్ మార్గంలో నడవాల్సిన అవసరం నేడు యువతపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మార్చల గ్రామ యువజన సంఘం నాయకులు ఖాజా పాషా, పర్వతాలు, పరమేష్, శరత్, సామేలు, శ్రీను, బాలయ్య భాస్కర్ రెడ్డి, రామ్ రెడ్డి, లక్ష్మయ్య గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ సభ్యుని జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ మాజీ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ నివాసంలో టీపీసీసీ సభ్యులు నారాయణఖేడ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్నే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు కార్యకర్తల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనూరు మండల అధ్యక్షుడు మాణిక్ రావు, పటేల్ పరమేశ్వర్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, మూఢ శ్రీనివాస్ పాల్గొన్నారు



# రోడ్డు విస్తరణ పనులతో అవస్థలు

**భీమదేవరపల్లి, విశాల భారతి:**సిద్దిపేటఎల్కతుర్తి రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు జరుగుతున్నందున వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం నుండి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఈ రోడ్డు గుండానే ప్రయాణించాల్సి ఉంది. పనులు జరుగుతున్నప్పుడు కాంట్రాక్టర్ రోడ్డు పై నీళ్లు చల్లకపోవడంతో దుమ్ములేస్తోంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రజలతో పాటు స్థానిక గ్రామస్తులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఒకవైపు రోడ్డు పనులు జరుగుతుండగా మరోవైపు రోడ్డు భాగం తొలగించగా రోడ్డు ఇరుకుగా తయారై రకపోకలతో దుమ్ము లేసి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పనులు జరుగుతున్న చోట డైవర్షన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, దుమ్ములేవకుండా నీరు చల్లించాలని ప్రజలు కోరుతున్నారు.



# బీఆర్ఎస్ జెడ్పీటీసీ కాంగ్రెస్ లో చేరిక

**బాల్కొండ, విశాల భారతి:**పార్లమెంటు ఎన్నికల సమయంలో బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు హస్తం కండువా కప్పేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే శనివారం వేల్పూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ జెడ్పీటీసీ దంపతులు భారతి రాకేష్ చంద్ర బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రజాపాలన కొనసాగుతుందని, ప్రజల మెప్పుతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన జరుగుతుందని వారు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అనిల్ గౌడ్,కొట్టాల చిన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుడి అభివృద్ధి కోసం సహకరించండి

**వనపర్తి, విశాల భారతి:** జిల్లా కేంద్రంలో 11వ వార్డు నాగవరం గ్రామస్తులు, శివ రామాలయం గుడి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాగవరంలో వెలసిన శివ రామాలయం గుడి అభివృద్ధి కోసం సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ... దేవుడికి చేసే కార్యంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. జరుగుతున్న పనులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. తొందరలోనే ఆలయ నిర్మాణానికి సంబంధించి, అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్, తదితరులు ఉన్నారు.



# గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

**భీమదేవరపల్లి, విశాల భారతి**:నిరుద్యోగులు గ్రంథాలయం లోని పుస్తకాలను చదివి ఉద్యోగాలు సాధించాలని విద్యుత్ ఏఈ కొర్ర లక్ష్మణ్ నాయక్ సుజాత అన్నారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను శనివారం గ్రంథాలయ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. ప్రతిరోజు వచ్చి చదువుకునే నిరుద్యోగులు పుస్తకాలను చదివి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యుత్ ఏఈ దంపతులను గ్రంథాలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.తిరుపతి, వీరేశం,అప్పని భిక్షపతి, జేఏసీ చైర్మన్ సారయ్య, మాజీ సర్పంచ్ కొమురయ్య, మాట్లా వెంకటస్వామి,విజయ్,శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# గని మేనేజర్ కు ఐఎన్టియుసి నాయకులు ఘన స్వాగతం

**మందమర్రి టౌన్, విశాల భారతి:**ఆర్కే ఓసి గని మేనేజర్ గా సుధీర్ జక్కులవారి శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి ఐఎన్టియుసి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మేనేజర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు మందమర్రి ఏరియా ప్రెసిడెంట్ దేవీ భూమయ్య, ఏరియా ప్రెసిడెంట్ తేజవత్ రాంబాబు, ఆర్కే ఓసి ఫిట్ సెక్రెటరీ చెప్యాల రమేష్, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి, విశాల భారతి:**వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసేది ఉంటే ఈ నెల 31వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తాగునీటి సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు అంటించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోనిపలు మండలాల్లో లేబర్ టర్నౌట్ (కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏపీవోలు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచేవిధంగా పని చేయాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 7:30 గంటల కల్లా కూలీలు పనికి వచ్చి 11:30 గంటల కల్లా ముగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గాల్లో చక్కర్లు కొడుతున్న విమానం

**భీమదేవరపల్లి, విశాల భారతి:**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పలు గ్రామాల మీదుగా ఓ జెట్ విమానం భూమికి అతి సమీపంలో చక్కర్లు కొడుతుంది. గత వారం రోజులుగా రోజుకు 45 రౌండ్లు తిరుగుతున్నది. గ్రామాల ప్రజలు, రైతులు విమానం ఎందుకు తిరుగుతుందో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. అసలు విమానం ఇంత కింది నుంచి ఎందుకు చక్కర్లు కొడుతోంది అనే సందిగ్ధంలో ప్రజలు పడితే, పిల్లలు అచ్చర్యానికి గురైతే, యువత మాత్రం జెట్ విమానాన్ని సరదాగా వీడియోలు, ఫొటోలు తీస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. భూబాగానికి అత్యంత సమీపం నుంచి ఎందుకు వెళుతున్నాయి ఎక్కడి వెళుతున్నాయి అంటూ గ్రామాల్లో చర్చనీయంగా మారింది. మండలంలో కొందరు మాత్రం ఏదైనా సర్వే చేస్తున్నారు కావచ్చు అని అనుకుంటున్నారు. అయితే సోషల్ మీడియాలో చత్తీస్గఢ్ లోని కాంకేడ్ ఎయిర్ పోర్ట్ అకాడమీలో పెట్టిన ట్రైనింగ్ నేపథ్యంలో జెట్ ఇక్కడ తిరుగుతున్నట్లు సమాచారం.



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**బాల్కొండ, విశాల భారతి**:బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం దేవున్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరి బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాకిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రజల ఆశయాలకు అనుగుణంగా సాగుతుందని పార్టీలో చేరిన వారు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని సునీల్ కుమార్ కోరారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డు చిన్న గోపన్న, మాజీ వార్డ్ నెంబర్లు,అనూష కిషన్, పరమేశ్వర్, భాగ్యవతి,మాజీ ఉప సర్పంచ్ రిగ్గు గంగాధర్,రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి,పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య,కుంట రమేష్, కోరాడి రాజు,పల్లే శేఖర్,లింబాద్రి, సంతోష్,రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లురవి అభ్యర్థిత్వం హర్షణీయం

■ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి, విశాల భారతి:**నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా మల్లు రవిని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ పెద్దల దగ్గర తన పేరును ఖరారు చేసుకుని హైదరాబాదుకు వచ్చిన మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినటు ఆయన చెప్పారు. నిజాయితీ గల నాయకులు, నిస్వార్థంగా కుల మతాలకు, అన్ని వర్గాల వారి అభివృద్ధిలో భాగమై పనిచేస్తున్న మల్లు రవి ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించినందుకు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఐసీసీ పెద్దలకు, కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశాదీప్ రెడ్డి తెలిపారు.



# కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**సైదాపూర్, విశాల భారతి :**హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి నోరు జాగ్రత్త అని జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వాక్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. తెలంగాణ ఉద్యమం చేసిన చరిత్ర పొన్నంది అన్నారు. భార్య కూతురును అడ్డం పెట్టుకుని గెలిచిన నీవు దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేసి గెలవాలన్నారు. మళ్లా పోటీ చేస్తే నీకు డిపాజిట్ కూడా రాదన్నారు. ఇంకోసారి మంత్రి పై విమర్శలు చేస్తే తగిన శాస్తి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి అంజయ్య గౌడ్, నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిష్టయ్య, బొమ్మగాని రాజు, అనగోని శ్రీనివాస్, బాధవత్ బిక్షపతి,కిషన్ నాయక్,తిరుపతి, నారగోని బాపన్న,తాళ్లపల్లి వెంకటేశం తదితరులు వున్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ కు ఘన సన్మానం

**కల్వకుర్తి, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నగరి గారి ప్రీతం ను హైద్రాబాద్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దేటి నారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుద్దేటి నారాయణ మాట్లాడుతూ ఎస్సి కార్పొరేషన్ నిధుల ద్వారా పేద ఎస్సిల అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు.



నారాయణఖేడ్ లోని షెట్కార్ నివాసంలో నారాయణఖేడ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్నే శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్, మాణిక్ రావు పటేల్, పండరిరెడ్డి, పాల్గొన్నారు.




# భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో నూతన విద్యా విధానం

■ 2020 రద్దుకై పోరాడాలి.
■ పిడిఎస్ యు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్.

**విశాలభారతి, చేవెళ్ల:** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని పి.డి.ఎస్. యు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజేష్, సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ దేవేందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రాజేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యూనివర్సిటీ విద్యార్థులకు ఆదర్శం కావాలని కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కాషాయికరించే కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చారని అన్నారు.భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్ , కిరణ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

■ ఎమ్మెల్యే వివేక్, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వంశీ

**మందమర్రి టౌన్, విశాల భారతి:**ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ కృష్ణ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో శనివారం మందమర్రి మార్కెట్ లోని ఆస్రా మజీద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం మైనార్టీ సోదరులకు వివేక్, వంశీ వారికి పండ్లు ఇచ్చి ఉపవాస దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో విశాల ఆలోచన దృక్పథానికి నిదర్శనం ఇఫ్తార్ విందు అని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రంజాన్ పర్వదినాన్ని మైనార్టీ సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని, వంశీ కృష్ణా ను మజీద్ మత పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, నాయకులు అబ్దుల్ అజీజ్, ఎండి ఇసాక్, మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, జావిద్ ఖాన్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

■ హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, స్థానిక బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ మహంతి ఉత్తర్వుల మేరకు, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రూరల్ సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బొమ్మకల్ బస్టాండ్ నుండి ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ సాగింది. ఈ కార్యక్రమంలో సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం,హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో వ్యక్తిపై దాడి



**భీమదేవరపల్లి, విశాల భారతి:**వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం వంగర గ్రామానికి చెందిన కమ్మగొని సాయి (27) ముల్కనూర్ గ్రామానికి చెందిన చిదురాల అర్జున్ పై కత్తితో దాడికి ప్రయత్నించాడు. అర్జున్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.



# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

■ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మళ్లీ మహేష్

**షాబాద్, విశాల భారతి:**మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మళ్లీ మహేష్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిదిలోని నాగర్ కుంట గ్రామానికి చెందిన అమీర్ గూడెం ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదల కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం ఇచ్చి అదుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు 15 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన్నట్లు మళ్లీ మహేష్‌కు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జంగయ్య రమేష్, ఎల్లేష్, నిరల్, సిమన్, రము, శివరాజ్ సుందర్ తదితరులున్నారు.



# ఎంపీ అభ్యర్థికి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**మంచిర్యాల, విశాల భారతి:**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ఏఐసీసీ ప్రకటించిన తర్వాత చెన్నూరు నియోజకవర్గానికి విచ్చేసిన ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణకు ఇందారం వద్ద క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆయనకు అధిష్ఠానం టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వంశీని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చందన వెల్లి భూభాదితులకు న్యాయం చేయాలి

■ ఎసీఎమ్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బేగం యాదయ్య


**షాబాద్, విశాల భారతి**:పరిశ్రమల పేరుతో చందన వెల్లి గ్రామంలో భూములు కోల్పోయిన చందనవెల్లి భూ భాదితులకు నాయం చేయాలని ఎసీఎస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బేగరి యాదయ్య పేర్కొన్నారు. శనివారం నగరంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి చందనవెల్లి గ్రామంలో సర్వే నెంబర్ 190లో 1200 వందల ఎకరాల భూమిని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుంచి తీసుకుంది. అప్పట్లో ఎకరాలకు రైతులకు రూ. 9లక్షలు నష్టపరిహారం కొంత మందికే చెలించారు. మిగత రైతులకు జరిగిన అక్రమాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అనేక తదేశలాపై మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అదే విధంగా చందనవెల్లి గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించి 20 గజాల ప్లాటును ఇప్పించాలని కోరారు. మంత్రి వెంటనే స్పందించి మాట్లాడుతూ.. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టే ప్రసక్తి లేదన్నారు.



# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

■ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

**శంకర్‌పల్లి,విశాలభారతి:** చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చైర్మన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చైర్మన్‌ను కలిసిన వారిలో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజు గౌడ్, నాయకులు నసిరుద్దీన్, ప్రశాంత్ కుమార్ ఉన్నారు.


# ఆకట్టుకున్న మైనింగ్ విద్యార్థుల భూగర్భ బొగ్గు ఘని ప్రాజెక్టు

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ స్థాయి సింపోజియములో భాగంగా మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులు 2వ, ఇగ్నైట్ 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన "అండర్ గ్రౌండ్ బొగ్గు బాయి " విశేషం గా ఆకట్టుకుంది. గని లో వివిధ దశల్లో పలు సన్నివేశాలు పనితీరును ప్రాజెక్టు ( మోడల్ ) రూపం లో వివరించారు. గనీలో పేల్చడం గని లో ఏర్పడ్డ పగుళ్లు కింది పడకుండా కూలి పోకుండా, దానికి ముందస్తు గా సపోర్ట్ గా రూఫ్ బోల్ట్స్ ఎలా చేస్తారో చూపించారు. ఎస్ ఎల్ డి పరికరాన్ని ఉపయోగిస్తూ బ్లాస్ట్ చేయబడిన ఎలా టాబ్స్ లోకి లోడ్ చేసి ఘని లో నుండి ఎలా బయటకు తరలిస్తారో ఈ నమూనా ద్వార వివరించారు. ఇక మైనింగ్ లోపాలకు ఆక్సిజన్ కొసం గాలి ఎలా పంపుతారో వెంటిలేషన్ నెట్వర్క్ సిస్టము ద్వారా చేయించారు. బ్లాసింగ్ జరిగే ముందు బ్లాస్టర్ ఎలా బాజ్ (సూచనలు ), ఇస్తారో చెప్పారు. అధునాతన టెక్నాలజీని జోడించి బొగ్గు ను తవ్వడం తరలించే విధానం వివరించారు .ఈ ప్రిన్సిపాల్ ఇంచార్జ్ హెడ్ ప్రో.పి.చంద్రశేఖర్, అధ్యపకులు డా.సతీష్‌కుమార్, డా.శ్రీనివాస్ విద్యార్థులు కె.సంపత్, డి.వినయ్ కుమార్, కె.కమల్ , వినయ్, సూరజ్ , నాగ వీరెందర్, వెంకట్ , కుశల్ కుమార్, గణేష్, కమల్ పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా జరిగిన 'సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్'

ఆహా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్వహించిన' సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ (SIFF) ఇనాగరల్ ఎడిషన్ సినిమాటోగ్రఫీ, R &B మంత్రి శ్రీ కోమట్‌రెడ్డి వెంకట్ రెడ్డి, ఆహా కో ఫౌండర్ శ్రీ అల్లు అరవింద్, మైహోమ్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ మేరు స్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి మేఘన జూపల్లి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ శ్రీ టిజి విశ్వ ప్రసాద్, అజిత్ ఠాకూర్, ఆహా సిఇఒ శ్రీ రవికాంత్ సబ్నవిస్, డైరెక్టర్ వంశీ పైడిపల్లి వంటి ప్రముఖులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టానికి, ప్రాంతీయ కథా కథనాలు, సినిమాని సెలబ్రేట్ చేసుకునే అద్భుతమైన వేడుకకు నాంది పలికింది. ఆకట్టుకునే సంభాషణలు, ప్యానెల్ చర్చలతో వేడుక కొనసాగింది. ప్రముఖ సినీ విమర్శకుడు, పాత్రికేయుడు మయాంక్ శేఖర్, లెజెండరీ అల్లు అరవింద్, తెలుగు సినిమాకి సంబధించిన ఆకర్షణీయమైన సంభాషణలు జరిపారు. మోడరేటర్ వాణీ రాణే తెలుగు సినిమాపై జెన్ జీ దృక్పథంపై యంగ్ సెన్సేషన్స్ సంతోష్ శోభన్, ఆనంద్ దేవరకొండ, శ్రీ గౌరీ ప్రియలతో చర్చకు నాయకత్వం వహించి,భవిష్యత్తు సినిమా దృష్టి కోణాన్ని చర్చించారు. మిరాజాపూర్ ఫేమ్ సుపర్ణ్ వర్మ, నిర్మాత అనిల్ తడానీ నేతృత్వంలోని సినిమా ఫార్ములా విజయంపై ఆసక్తికరమైన చర్చ కూడా జరిగింది. 'కల్కి' ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ స్వప్న దత్‌తో, ప్రముఖ ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ నేతృత్వంలో సాగిన ఫైర్‌సైడ్ చాట్ హైలైట్ గా నిలిచింది . ఈ సంభాషణ ఈ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తించింది. న్యూ ఏజ్ డైరెక్టర్స్ సాయి రాజేష్ , శైలేష్ కొలను ప్రేమ మాలినితో ఇన్ సైట్ ఫుల్ సంభాషణ జరిపారు. సాయంత్రం ఈ వేడుక మరింత ఆకర్షణీయంగా సాగింది. ఈ వేడుకలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ఆహా ఏర్పాటు చేసిన ఈ వేడుకకు రావడం చాలా ఆహ్లాదకరంగా వుంది. ఈ వేడుకలో నాకు చిరు సత్కారం జరగడం కూడా చాలా ఆనందంగా వుంది. నాకు పద్మ విభూషణ్ అవార్డ్ వచ్చిన ఉదయాన్నే మొట్టమొదటిగా మా ఇంటికి వచ్చి పుష్ప గుచ్ఛం ఇచ్చి చాలా ఆనందం పొందిన వ్యక్తి మురళీ మోహన్ గారు. ఆ రోజు మొదలుకొని ఐదారు రోజులు వరకూ ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరూ ఇంటికి వచ్చి అభినందించారు, సన్మానించారు, ఆనందపడ్డారు. ఐదారు రోజులు పాటు ఒక సంబరంలా వేడుక జరిగిందనే ఆనందం నాకు వుంది. ప్రతి కళాకారుడికి సామాజిక భాద్యత వుంటుంది. ప్రేక్షకులు మనకు పంచిన ప్రేమకు బదులుగా మనం ఏం తిరిగి ఇస్తున్నామని లోచిస్తే ప్రతి ఒక్కరూ కూడా ఒక ప్రజా సేవకుడు అవుతారు. సమయానికి రక్తం దొరకక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని పత్రికల్లో చదివినప్పుడు మనసు కలిచివేసింది. సమయానికి రక్త ఇచ్చినట్లయితే ఒక ప్రాణం నిలబెట్టినవారం అవుతాం కదా అనే ఆలోచనతో బ్లడ్ బ్యాంక్ పెట్టడం జరిగింది. నా అభిమానుల మీద నమ్మకంతోనే అది పెట్టాను. ఈ రోజుకీ నిరంతరంగా అది కొనసాగుతుందంటే కనుక అభిమానులు వలనే సాధ్యపడుతుంది. ఈ సందర్భంగా వారందరికీ నా శిరస్సు వచ్చి నమస్కరిస్తున్నాను. రాజకీయాల నుంచి మళ్ళీ సినిమాలోకి వచ్చిన సమయంలో అదే ఆదరణ ప్రేమ ఉటుందా ? అనే ఆలోచన వుండేది. నా సినిమాలో డైలాగ్ ఒకటివుంది. 'ఎన్నాళ్ళైనా అదే పౌరుషం, అదే రక్తం'. ఇదే డైలాగ్ నేను తిరిగి సినిమా ల్లోకి వచ్చినపుడు ప్రేక్షకులు నాకు చెప్పినట్లునిపించింది.'అదే ఆదరణ, అదే ప్రేమ, అదే అభిమానం, అదే గుండెల్లో మీ చోటు'' అన్నట్టుగా అనిపించింది. 150 సినిమా నుంచి ఈ క్షణం వరకూ అదే ఎనర్జీ పొందుతున్నాను. ప్రేక్షకుల స్పందన, అభిమానమే ఎనలేని ఉత్సాహన్ని ఇస్తున్నాయి. ఓపిక వున్నంతం వరకూ, మీరు ఆదరించేవరకూ సినిమాల్లోనే వుంటాను. ఇలాంటి ఫిల్మ్ ఫెస్టివల్ ఆవశ్యకత ఎంతైనా వుంది. యువ ప్రతిభని ప్రోత్సహిస్తే వారు మరింత ఉత్సాహంతో పని చేస్తారు. అలాంటి అవకాశం ఈ వేదిక ఇచ్చింది. ఇక్కడ షార్ట్ ఫిల్మ్స్ ని ప్రజెంట్ చేస్తున్న వారంతా సూపర్ సక్సెస్ అవ్వాలని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఆహా వారి మనసులో శాశ్వతంగా నిలిచిపోతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.'' అన్నారు.



## GOG ఆయేషా ఖాన్.. కుర్రాళ్ల కొత్త క్రష్!

xతన నవ్వుతోనే అందరినీ మాయ చేస్తూ టాలీవుడ్ నయా గ్లామర్ డాల్ గా మారిపోయింది. ఆయేషా ఖాన్.. ఇప్పుడు టాలీవుడ్ తోపాటు నెట్టింట ఈ పేరు ఫుల్ ట్రెండ్ అవుతోంది. గత కొద్ది రోజులుగా ఈ ముంబై బ్యూటీ ఫొటోలు, రీల్స్ తెగ వైరల్ అవుతున్నాయి. తన అందం, అభినయంతో తెలుగు కుర్రాళ్లను ఉర్రూతలూగిస్తోంది. రీల్స్ లో తన ఎక్స్ప్రెషన్స్ తో చాలా మందికి క్రష్ లిస్ట్ లోకి చేరిపోయింది. తన నవ్వుతోనే అందరినీ మాయ చేస్తూ టాలీవుడ్ నయా గ్లామర్ డాల్ గా మారిపోయింది. బాలీవుడ్ బ్యూటీ ఆయేషా ఖాన్.. రెండేళ్ల క్రితం టాలీవుడ్ కు పరిచయమైంది. 2022 లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముఖచిత్రం సినిమాలో యాక్ట్ చేసింది. ఆ మూవీలో కనిపించింది కాసేపే అయినా.. తన గ్లామర్ తో ఫిదా చేసింది. ఇక ఈ చిత్రంలో బైక్ యాక్సిడెంట్ సీన్ కోసం రిస్క్ చేసి ప్రమాదానికి గురైంది. ఆ తర్వాత మెల్లగా కోలుకుంది. అయితే ఈ సినిమా తర్వాత మళ్లీ ఒక్క ఛాన్స్ కూడా దక్కలేదు ఈ బ్యూటీకి. ఇటీవల హిందీ బిగ్ బాస్ సీజన్-17 లో పాల్గొంది. హౌస్ లోకి వెళ్లిన కొద్ది రోజులకే ఎలిమినేట్ అయ్యి.. మళ్లీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చి అందరినీ షాక్ చేసింది. టైటిల్ ఫేవరెట్ గా బరిలో దిగినా.. దక్కించుకోలేకపోయింది. అయితే బిగ్ బాస్ కన్నా ముందు ఆమెకు ఓం భీమ్ బుష్ మూవీ ఛాన్స్ వచ్చింది. నిన్ననే ఈ సినిమా రిలీజ్ అవ్వగా.. కమెడియన్ ప్రియదర్శికి జోడీగా నటించింది. తన గ్లామర్ షోతో కుర్రాళ్ల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో బిజీగా మారిన ఈ అమ్మడు.. త్వరలోనే విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో సందడి చేయనుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కు విశ్వక్ తో ఆడిపాడింది. ఈ సాంగ్ పోస్టర్ నిన్ననే రిలీజ్ చేసిన మేకర్స్.. పాటను హోలీ స్పెషల్ గా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ లో వైట్ శారీలో ఉన్న అయేష.. అప్సరసలా మతిపోగుడుతోంది. ఈ సాంగ్ సూపర్ హిట్ అయితే ఇండస్ట్రీలో అమ్మడు దూసుకుపోవడం పక్కా! ఇక వెంకీ అట్లూరి- దుల్కర్ సల్మాన్ కాంబోలో తెరకెక్కుతున్న లక్కీ భాస్కర్ లో సెకండ్ హీరోయిన్ గా నటిస్తోంది అయేషా ఖాన్. దీంతోపాటు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూపొందనున్న ఓ సినిమాలో ఆఫర్ కొట్టేసిందని సినీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీని బట్టి చూస్తుంటే.. ఆయేష జోరు మామూలుగా లేదని చెప్పవచ్చు. మరి టాలీవుడ్ లో ఆయేషా ఖాన్.. ఇదే ఊపును కొనసాగించి మరిన్ని పాత్రలు దక్కించుకుంటుందో లేదో చూడాలి.


## 'ఓం భీమ్ బుష్' నాన్ స్టాప్ ఎంటర్ టైనర్

స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు



హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్' . వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మించగా, యువి క్రియేషన్స్ సమర్పించింది. మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల 'ఓం భీమ్ బుష్' అన్ని వర్గాల ప్రేక్షకులని హిలేరియస్ గా అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ ని నిర్వహించింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకులు మారుతి ఈ వేడుకలో ముఖ్య అతిధులుగా ఈ వేడుకలో పాల్గొన్నారు. యంగ్ డైరెక్టర్ రామ్ అబ్బరాజు, హసిత్ గోలి, పవన్ సాదినేని తదితరలు హాజరైన ఈ వేడుక గ్రాండ్ గా జరిగింది. సక్సెస్ మీట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. నో లాజిక్.. ఓన్లీ మ్యాజిక్.. ఈ ట్యాగ్ లైన్ పెట్టాలంటే ధైర్యం వుండాలి. ఆ ట్యాగ్ లైనే 'ఓం భీమ్ బుష్'. హర్ష రౌడీ బాయ్స్ చేసినప్పుడే కొత్త కథలు చేయాలని అనేవారు. నాన్ స్టాప్ ఎంటర్ టైన్ మెంట్ ఇవ్వాలని చేసిన ప్రయత్నం ఈవాళ థియేటర్స్ లో లాజిక్ లేదు ఓన్లీ మ్యాజిక్ అని నిరూపించి సమ్మర్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. థియేటర్ కి వెళితే నవ్వుకుని వస్తున్నామని ప్రేక్షకులే చెబుతున్నారు. హర్ష, శ్రీవిష్ణు టీం అందరికీ అభినందనలు. మంచి ఎంటర్ టైనర్ సినిమా ఈ సమ్మర్ కి వచ్చింది. అందరూ థియేటర్స్ కి వెళ్లి ఎంజాయ్ చేయండి' అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ... 'ఓం భీమ్ బుష్' ప్రిమియర్ చూశాను. థియేటర్ అంతా అద్భుతంగా ఎంజాయ్ చేశారు. శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఈ ముగ్గురి కాంబినేషన్ ని కలపడమే ఈ విజయం. ప్రేక్షకులని తప్పకుండా అలరించాలనే టెన్షన్ ఆ ముగ్గురిలో గమనించాను. చాలా గొప్పగా యాక్ట్ చేశారు. దర్శకుడు అద్భుతంగా కథ రాసుకుంటే.. ఈ ముగ్గురు ఇంకా అద్భుతంగా నటించారు. తప్పకుండా థియేటర్స్ లో చూడాల్సిన సినిమా ఇది. చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ సమ్మర్ ని థియేటర్స్ లో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో సెలబ్రేట్ చేయండి. మీరు ఇచ్చే డబ్బులకి వందశాతం న్యాయం చేస్తుంది. వి సెల్యులాయిడ్ కి , దర్శకుడు హర్షకి, మిగతా టీం అందరికీ అభినందలు' తెలిపారు.

## 'ఆయ్' పాటలు తప్పకుండా మెప్పిస్తాయి




రామ్ మిర్యాల...ఆయన పాట వింటుంటే మన స్నేహితుడే పాడుతున్నట్లుంటుంది. మన మట్టి వాసనను గుర్తుకు తెచ్చేలా, మన భావోద్వేగాలను స్పృశించేలా పాట పాడటం ఆయన నైజం. ఓ వైపు సింగర్‌గా, మరో వైపు మ్యూజిక్ డైరెక్టర్ తనదైన గుర్తింపు తెచ్చుకుని ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన అచ్చ తెలుగు వినోదాల విందుల 'ఆయ్' చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ GA2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న నెటివిటీ ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు.ఈ వేసవిలో సినిమా సందడి చేయటానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిర్యాలతో ప్రత్యేకమైన చిట్ చాట్... 'ఆయ్' సినిమా కోసం నన్ను బన్నీవాస్‌గారు పిలిచారు. నా స్టైల్ ఆఫ్ మ్యూజిక్ ఒకలా ఉంటుంది. ఆయనేమో నెటివిటీ ఫన్ ఎంటర్‌టైనర్ మూవీ చేస్తామని అన్నారుగా.. నాకేం సెట్ అవుతుందిలే నో చెప్పేద్దామని అనుకున్నాను. కానీ అక్కడకు వెళ్లి కథ విన్నాక.. చాలా బాగా నచ్చేసింది. గోదావరి బ్యాక్ డ్రాప్‌లో సాగే సినిమా. సినిమాలో ఆసాంతం కామెడీతో పాటు చక్కటి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. అన్నీ వర్గాల ప్రేక్షకులకు నచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ ఇది. సినిమాలో రెండు పాటలు చేశాను. రీసెంట్ గా 'సూఫియానా..' అనే మెలోడి సాంగ్ రిలీజైంది. పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. రేపు థియేటర్స్‌లో సినిమా వచ్చిన తర్వాత సాంగ్ నెక్స్ట్ రేంజ్ లో కనెక్ట్ అవుతుందనే నమ్మకం ఉంది. మరో పాట పెళ్లి నేపథ్యంలో ఉంటుంది. అది కూడా త్వరలోనే రిలీజ్ అవుతుంది. సాధారణంగా మ్యూజిక్ డైరెక్టర్‌కి, చిత్ర దర్శకుడితో మంచి బంధం ఉండాలి. అప్పుడే మంచి సంగీతం కుదురుతుంది. ఇది చాలా సందర్భాల్లో నిజమైయ్యాయి. ఇక ఆయ్ సినిమాలో 'సూఫియానా..' సాంగ్ ఇంత చక్కగా రావటానికి కారణం.. డైరెక్టర్ అంజి కె.మణిపుత్ర. ఆయన నాకు సిట్యువేషన్స్ వివరించిన తీరుతో మంచి పాటలను అందించగలిగాను. ఓ సింగర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా అన్నీ రకాల పాటలను చేయాలనేది నా కోరిక. కొన్ని సందర్భాల్లో చేయగలమా లేమా అని అనుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు దర్శకుడితో ఉన్న బాండింగ్ కూడా మనలో కొత్త ఔట్ పుట్ ను తీసుకొస్తుంది. ఆయ్ సినిమాకు సంబంధించి నా విషయంలో జరిగిందదే. ఎందుకంటే ఇప్పటి వరకు ఇలాంటి జోనర్ లో నేను సినిమా చేయలేదు. నాకు కొత్త ఎక్స్‌పీరియెన్స్‌నిచ్చింది. తప్పకుండా పాటలు మెప్పిస్తాయి.

## 'భరతనాట్యం' తప్పకుండా పెద్ద విజయం సాధిస్తుంది



స్టార్ రైటర్ కోన వెంకట్

సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయికగా నటించారు. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో జోరు పెంచారు. టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈరోజు థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సూర్య తేజ జీవితంలో అనేక సమస్యలతో వున్న యంగ్ ఫిల్మ్ మేకర్స్ రాజు సుందరంగా పరిచయం కావడంతో ట్రైలర్ మొదలౌతుంది. హర్షవర్ధన్ గ్యాంగ్‌స్టర్‌గా ఎంట్రీ తర్వాత, వైవా హర్ష సినిమా హీరోగా పరిచయం అయ్యాడు. తప్పని పరిస్థితుల్లో, హీరో రాంగ్ పాత్ ని ఎంచుకుంటాడు. దీంతో రాత్రికి రాత్రే మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అవుతాడు. సూర్య తేజ తన మొదటి సినిమాలోనే డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను పోషించాడు. అమాయకంగా కనిపించినప్పటికీ, అతను తెలివిగలవాడు. సూర్యకు జోడిగా మీనాక్షి గోస్వామి కనిపించింది. సినిమా హీరోగా వైవా హర్ష ట్రాక్ మెయిన్ హైలైట్ లలో ఒకటి. హర్షవర్ధన్ నెగిటివ్ రోల్ పోషించగా, అజయ్ ఘోష్ పోలీసుగా కనిపించాడు. వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా యొక్క ఫన్, క్రైమ్ అంశాలను ఎలివేట్ చేసింది, వెంకట్ ఆర్ శాకమూరి కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది. రవితేజ గిరిజాల ఈ చిత్రానికి ఎడిటర్. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. మరో రెండు వారాల్లో రాబోతున్న ఈ సినిమాపై ట్రైలర్ మంచి అంచనాలను నెలకొల్పింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కి ముఖ్య అతిధిగా వచ్చిన ప్రముఖ రచయిత కోన వెంకట్ మాట్లాడుతూ.. సూర్య కి బెస్ట్ డెబ్యు దొరికింది. దానికి కారణం సూర్యకి బెస్ట్ డాడ్ ధని వున్నారు. దాని వలనే బెస్ట్ కంటెంట్ , బెస్ట్ సపోర్ట్ దొరికింది. భరతనాట్యం క్రైమ్ కామెడీ. ఇది సక్సెస్ ఫుల్ జానర్. ఇంత మంచి ఎంటర్ టైనర్ ద్వారా తను పరిచయం కావడం ఆనందంగా వుంది. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా వుంది. ట్రైలర్ లో హిట్ కళ కనిపిస్తోంది. నిర్మాత పాయల్ గారిలో ఎలాంటి ఒత్తిడి కనిపించడం లేదు. దీనికి కారణం కంటెంట్ ఇచ్చిన భరోసా. దర్శకుడు మహేంద్ర కి కూడా ఇది మైల్ స్టోన్ సినిమా కావాలి. ధని సినిమా పరిశ్రమనే నమ్ముకొని వున్నారు. తను గ్రేట్ పెయింటర్. ఇప్పుడు తన కొడుకుని కూడా నటుడిగా పరిచయం చేయడం ఆనందంగా వుంది. ఈ సినిమా తప్పకుండా అందరికీ మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను'' అన్నారు.



## మంచు డాటర్.. రెడ్ చిల్లీలా

కలెక్షన్ కింగ్ మోహన్ బాబు డాటర్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది మంచు లక్ష్మి. తనదైన రీతిలో టాలెంట్ ప్రదర్శిస్తూ హైలైట్ అయింది. అందంతో పాటు యాక్టింగ్ తో మంచి పేరు కొట్టేసింది. వరుస చిత్రాలు చేస్తూ సందడి చేస్తోంది. తండ్రి చూపిన సినీ బాటలోనే నడుస్తోంది మంచు డాటర్.ఇంగ్లీష్ ఫిల్మ్ ద ఓడ్ తో తన యాక్టింగ్ కెరీర్ స్టార్ట్ చేసింది మంచు లక్ష్మి. ఆ తర్వాత డియర్ ఎయిర్ మూవీ చేసిన ఈ బ్యూటీ.. ఆ ఇయరే నిర్మాతగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. లక్ష్మి టాక్ షో ప్రోగ్రామ్ తో బుల్లితెరపైకి కూడా ఎంట్రీ ఇచ్చింది. ఆ సమయంలో అనగనగా ఓ ధీరుడు మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఫస్ట్ తెలుగు మూవీలో తన నటనతో మంచి మార్కులు కొట్టేసింది లక్ష్మి ప్రసన్న. గుండెల్లో గోదారి సినిమాలో సూపర్ యాక్టింగ్ తో అవార్డులు కూడా గెలుచుకుంది. ఆ జోష్ తో హీరోయిన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా వరుస సినిమాల్లో నటించింది. పలు మూవీలు కూడా నిర్మించింది. చేసింది తక్కువ సినిమాలే అయినా క్రేజ్ సంపాదించుకుంది. కొన్నిరోజులుగా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు చేస్తున్న మంచు డాటర్.. ప్రస్తుతం ఆదిపర్వం మూవీలో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ హారర్ చిత్రంలో డిఫరెంట్ రోల్ చేస్తోంది. బాలీవుడ్ లో సినిమాలు చేసేందుకు ట్రై చేస్తున్నట్లు తెలిపింది. ఇటీవల ముంబై కూడా షిఫ్ట్ అయింది. అయితే గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో మంచు లక్ష్మి ఎంత యాక్టివ్ గా ఉందో అందరికీ తెలిసిందే. కంటిన్యూగా నయా లుక్స్ లో మెరుస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది. ట్రెండీ ఔట్ ఫిట్స్ లో ఫొటో షూట్స్ చేస్తూ కొత్త ఫ్యాషన్ ను తన ఫాలోవర్స్ కు పరిచయం చేస్తోంది. రకరకాల పోజులు ఇస్తూ మైమరపిస్తోంది. గ్లామర్ డోస్ ఫుల్ గా పెంచేసి ఓ రేంజ్ లో సందడి చేస్తోంది.



## భావితరాల భవిష్యత్తు కోసం తీసిన సినిమా ఇది

### నిర్మాత గూడూరు నారాయణరెడ్డి

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం 'రజాకార్'. మార్చి 15న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లోనూ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం చిత్ర యూనిట్ హిస్టారికల్ హిట్ సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది. హిస్టారికల్ హిట్ విజయోత్సవాల్లో భాగంగా చిత్ర యూనిట్ అంతా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా... శ్రవణ్ మాట్లాడుతూ రజాకార్ గురించి మాట్లాడాలంటే గూడూరి నారాయణరెడ్డిగారు గురించి మాట్లాడాలి. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ఆయన. ప్రతి ఎపిసోడ్‌నీ హైలైట్‌గా తీశారు. బెస్ట్ సినిమా ఇది. తెలంగాణ గురించి ఇంత బాగా తీశారు. నేను తెలంగాణలోనే పుట్టా. ఈ ప్రాంతంలో ఇంత చరిత్ర ఉందని మాకు తెలియదు. పూర్వీకులు ఇంత కష్టపడ్డారా? అని తెలుసుకున్నాను. థియేటర్లలో చూడాల్సిన సినిమా ఇది. అంత చరిత్ర గల సినిమా ఇది. భావితరాలకు ఈ సినిమా గురించి తెలియాలి అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.